స్థాపితం 1925 ఆగస్టు 3 H 15

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 325 :: హైదరాబాద్, 27-12-1960 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

NEWS PAPER RECORDS FILE COPY

భావనగర్ కాంగ్రెస్ సభలు

హైదరాబాద్, డిసెంబర్ 26: అఖిలభారతకాంగ్రెస్ కమిటీ భావనగర్ మహాసభలకు ఆంధ్రప్రదేశ్‌నుండి చాలామంది డెలిగేట్లు హాజరు కానున్నారు.

జనవరి 1 వ తేదీన ముఖ్యమంత్రి సంజీవయ్య, అల్లూరి సత్యనారాయణరాజుగారలు బయలుదేరుతున్నారు ఎ.సి.సి సి. అధ్యక్షులు పళ్లంరాజు, వ్యవసాయమంత్రి రామచంద్రారెడ్డి, మాజీ పి. సి. సి. అధ్యక్షులు నరోత్తమరెడ్డి, వి. బి. రాజు, పి. వెంకటరావు, మంతెన వెంకటరాజు, ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి, అటవీ పరిశ్రమల మంత్రి కొండా లక్ష్మన్ జనవరి 2 వ తేదీన బయలుదేరుతున్నారు.

ముఖ్యమంత్రి సమక్షంలో అదనంగా రైల్వేలైన్లు

మద్రాస్, డిసెంబర్ 26

మద్రాస్, మైసూర్, పంజాబ్, మహారాష్ట్రములలో కొత్త రైల్వే లైన్లు వేయడానికి రు. 25 కోట్ల ప్లానింగ్ కమిషన్ అలాట్ చేసినదని కేంద్ర రైల్వేల ఉపమంత్రి ఎస్. వి. రామస్వామి నేడు తెలిపారు.

మూడవ ప్రణాళికలో క్రొత్త రైల్వే లైన్లు వేయడానికి ప్రత్యేకించిన మొత్తంకాక ఇది అదనముగా ఇవ్వబడుచున్నది. విద్యుచ్ఛక్తి రైళ్ల విస్తరణ కార్యక్రమంగూడా మూడవప్రణాళికా కాలములో తగు ప్రాధాన్యాన్ని వహించగలదన్నారు వీరు.

ప్రజా స్వామ్య విజయానికి పంచాయత్‌రాజ్ ప్రయోగం

నేపాల్ రాజుచే మంత్రి మండలి నియామకం

రాజుమహేంద్ర అధ్యక్షుడుగా 9మందిమంత్రులు: రాజభక్తిని ప్రదర్శించిన సైన్యానికి, ప్రజలకూ కృతజ్ఞతలు

ఖాట్మండు, డిసెంబరు 26

నేపాలురాజు మహేంద్ర తన అధ్యక్షతలో తొమ్మిది మంది గల మంత్రి మండలిని నియమించారు.

మాతృదేశాన్ని అవినీతిపాలననుండికాపాడి రానున్న కాలానికి ప్రజాస్వామ్య వ్యవస్థను ఫరిపోషించాలనే అశాయంతో యీ నియామకాలు జరిగినవని రాజు పేర్కొన్నారు.

రాజభక్తిని కనబరిచి తమ కర్తవ్యాన్ని నిర్వహించిన సైన్యం, పోలీసులందరికీ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

గత వారం రాజు పరిపాలనను స్వాధీన పరుచుకొన్న నాటినుండి శాంతిని పరిపోషిస్తున్న దేశ ప్రజలకు కూడ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి మండలిలో ఐదుగురు మంత్రులు, పల్లెరు సహాయ మంత్రులు ఉన్నారు. మంత్రులు శ్రీ తుల్సిగిరి, విశ్వబంధుధావ, రిషీకేష్ షా, సూర్య బహాదూర్ థాపా, అనిరుద్ర ప్రసాద్ యాదవ్, [illegible] పాతకులు [illegible] మంత్రులలో [illegible] తుల్సిగిరి పదవీ [illegible] కొయిరాలాకు [illegible]. ఈ మధ్యనే [illegible] వచ్చి రెండు నెలల [illegible] మంత్రి వర్గం [illegible] పైదొలగాడు.

దేశ బక్షతను భంగపరచే విధంగా [illegible] స్థితి సాముదాయక శాసన [illegible]కు సన్నిహితమైన పరిస్థితులు సృష్టించ బడినవని బాధ్యతా రహితమైన ఇట్టి చర్యల తుదముట్టించడానికి తామునరియైనసమయంలో చర్య గైకొనవలసి వచ్చినదని మహేంద్ర రాజు నేడు మంత్రి మండలి నియామక సందర్భంలో పేర్కొన్నారు.

జాతి వ్యవహారాలలో ప్రతిఒక్కరు తమపాత్రను నిర్వహించవలసి ఉంటుందని అంతా కలసి పనిచేయాలని నేపాల్ రాజు కోరారు.

తుల్సిగిరికి రాజభవన వ్యవహారాలు అనే శాఖతో పాటు విదేశ వ్యవహారాలు రక్షణ రవాణా రాకపోకలు విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ శాఖలు ఇవ్వబడినవి.

బి. బి. థాపాకు హోం స్థానిక స్వపరిపాలన రిషీకేష్ షాకు ప్లానింగ్ వ్యవహారాలు సూర్య బహాదుర్ [illegible]కు వ్యవసాయం అడవులు విజ్ఞ పరిశ్రమలు అనిరుద్ధ ప్రసాద్ [illegible]కు విద్యా ఆరోగ్యం న్యాయశాఖ ఇవ్వబడినవి.

స్విస్ సంస్థలపై జోర్డాన్ ఆంక్షలు

అమ్మన్, డిసెం 26

ఇజ్రాయిల్ ఆర్థికాభివృద్ధికి స్విస్ సంస్థలు తోడ్పడుతున్నందున జోర్డాన్ ప్రభుత్వంఐదుస్విస్ వ్యాపారసంస్థలపై ఆంక్షలప్రయోగించినది.

రాష్ట్రంలో ఎరువుల పంపకం

సహకార మార్కెటింగ్ సంస్థల కివ్వాలని అభ్యర్థన

హైదరాబాదు, డిసెం 26

సహకార మార్కెటింగ్ సొసైటీల ద్వారా ఎరువుల పంపకానికి ఏర్పాట్లు చేయాలని తెలంగాణా సహకార మార్కెటింగ్ సొసైటీల సభకోరినది.

ఎరువుల పంపకం జిల్లా పరిషత్తులు పంచాయత్ సమితులు ఏర్పడిన తర్వాత వానికి అప్పగించబడినదని పూర్వం ఈ పనిని సహకార మార్కెటింగ్ సంస్థలు చేస్తుండేవని ఇప్పుడు ఇట్టి అవకాశం లేనందున ఇవి నష్టం పొందుతున్నాయని ఒక తీర్మానంలో పేర్కొనబడినది.

సహకార సంఘాల మేనేజింగ్ కమిటీకు నామినేషన్ల పద్ధతిని గూడా ప్రభుత్వం వదలుకోవాలని ఎన్నికలకు అవకాశం ఇవ్వాలని మరో తీర్మానంలో అభ్యర్థించబడింది.

వస్త్రాల ధరలు

బొంబాయి, డిసెం 26

ఈ నెల 21 వ తేదీకి పూర్వం వర్తకులతో కాటన్ టెక్స్‌టైల్ మిల్లులు చేసుకున్న అన్ని కంట్రాక్టులకు పూర్వపు ధరలలోనే వస్త్రాలు సరఫరా చేయబడగలదని నేడు ఇక్కడ సమావేశమైన ఇండియన్ కాటన్ మిల్సు ఫెడరేషన్ తెలిపినది.

భావనగర్‌కు కేంద్రనాయకులరాక

భావనగర్, డిసెం 26

కేంద్ర ఆర్థిక మంత్రి మోరార్జీ దేశాయి వాణిజ్య పరిశ్రమలమంత్రి లాల్‌బహద్దర్ శాస్త్రి గుజరాత్ ముఖ్య మంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా నేటి ఉదయం ఇక్కడికి బొంబాయి నుండి వచ్చారు.

సిలోన్‌భాషాసమస్య

సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి రావాలని అభ్యర్థన

కొలంబో, డిసెం 26

తేయాకు తోటల భారతీయ కార్మికులకు ప్రాతినిధ్యం వహించే సిలోన్ వర్కర్స్ కాంగ్రెస్ సిలోన్ భాషా సమస్యపై సంప్రదింపుల ద్వారా ఒక పరిష్కారాన్ని రాబట్టుమని ప్రభుత్వానికి సూచించినది. తమిళాన్ని వాడటంపై కొన్ని నిర్బంధాలు ప్రవేశ పెట్టదలుస్తూ ప్రభుత్వం త్వరపడి శాసనాన్ని చేయరాదని అందువల్ల తమిళభాషమాట్లాడేవారికిప్రాథమిక హక్కుకు భంగంవాటిల్లగలదని ఈ కాంగ్రెస్ సూచిస్తున్నది.

ఉత్పత్తి హెచ్చింపునకు కార్మికులు తోడ్పడాలి

బెల్లంపల్లిలో రాష్ట్ర కార్మిక మంత్రి సలహా

ఆదిలాబాద్, డిసెం 26

పనివారలు యజమానులతో సన్నిహిత సంబంధాల ఉంచుకోవాలని బెల్లంపల్లిలో జరిగిన ఒక బహిరంగ సభలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక శాఖామంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సలహాఇచ్చారు పనివారలుఉత్పత్తిని హెచ్చించడానికి కృషిచేయాలన్నారు కొన్ని కార్మికసంఘాలు తమవాంఛితాల సాధనకు హింసా పద్ధతుల అవలంబిస్తున్నాయని అది సరికాదని శాంతియుత విధానాల ద్వారా ఆర్థికాలు సాధించుకోవచ్చునని మంత్రిగారన్నారు.

ఈసభలో మాట్లాడిన గోపిడి గంగారెడ్డి (ఎం ఎల్.ఏ) ఉత్పత్తి హెచ్చించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి పనివారలు సహకారాన్ని ఇవ్వాలని పంచాయత్‌రాజ్ విధానం ప్రజాస్వామ్య విజయానికి బాగా తోడ్పడుతున్నదని తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరులో సాంద్ర వ్యవసాయ పథకానికి ఈనెల 23 వ తేదీన ప్రారంభోత్సవము చేశారు. ఈకార్యక్రమానికివ్యవసాయమంత్రిఅధ్యక్షతవహించారు. చిత్రములో మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు, పి. సి. సి. అధ్యక్షులు పళ్లంరాజుగారల చూడవచ్చును.

గాజు పరిశ్రమకై మేలిరకం ఇసుక

యు. పి.లో పుష్కలంగా లభించే అవకాశాలు

లక్నో, డిసెం 26

బల్లలపై ఉపయోగించే మేలిరకం అద్దాలు, బల్బులు, రేష్మి మరియు నైలాన్ చేతిగాజులు ఇతర అందమైన గాజు సామగ్రి ఉత్పత్తికై ఉత్తరప్రదేశ్ నుండి ఇసుక పదార్థములేని ఇసుక లభ్యం కానున్నది. ఇక్కడ ఇట్టి మేలిరకం ఇసుక పుష్కలముగానే దొరుకనున్నందున ఈ పరిశ్రమల అభివృద్ధికి విస్తృత అవకాశములు కలవు

ఈ మేలిరకం ఇసుక ఉత్పత్తికై మరో ఏడు శుద్ధి కర్మాగారాల యు. పి. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. ఇందులో ఐదు అలహాబాద్ జిల్లాలోని శంకర్‌గర్ వద్ద పబ్లిక్ విభాగంలోను మరో రెండు ప్రయివేటు విభాగంలో బార్‌గార్ మరియు లోగ్రా వద్దను ఏర్పాటు చేయబడతవి. శంకర్‌గర్ కేంద్రంలో మేలిరకం ఇసుక ఉత్పత్తి రోజుకు 2 వందల టన్నులకు పెంచబడుతుంది. ఇప్పుడు ఈ ఇసుక రోజుకు 20 టన్నులు మాత్రమే తయారగుచున్నది. ఒక్క ఈ కేంద్రంలో లభించే ఇసుకే పూర్తి దేశపు అవసరాల 80 శాతం తీరిస్తుంది.

ఈమధ్య జాతీయ బ్రిడ్జిఛాంపియన్ షిప్పులపోటీలలోద్వితీయ స్థానం పొందిన ఆంధ్ర బ్రిడ్జి ఆటగాళ్ల జట్టు సభ్యులు., డాక్టరు సి సాంబశివరావు శ్రీ ఎన్. వెంకట్రావులతో శ్రీ వై. వి సుబ్రహ్మణ్యం గోష్ఠిని ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రసారం చేస్తుంది ఈ నెల 27 వ తేదీ రాత్రి 9-15 గంటలకు యీ కార్యక్రమాన్ని వినవచ్చును.

త్వరితగతిన కేసుల పరిష్కారం

జడ్జీలు బార్ కౌన్సిళ్ళతో సంప్రదించాలని కేంద్ర న్యాయమంత్రి

గోరఖ్‌పూర్, డిసెం 26

ఆయాప్రాంతాలబార్ కౌన్సిళ్లతో సంప్రదించి హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలు. కేసుల త్వరితగతి విచారణకు పద్ధతుల రూపొందించాలని కేంద్ర న్యాయమంత్రి ఎ. కె సేన్ సలహా ఇచ్చారు.

ఇక్కడ [illegible]సేన్ పోరులు న్యాయ విధానం [illegible] అంశంపై విద్వత్ గోష్ఠిని ప్రారంభించారు.

విశాఖపట్టణంలో సిలోన్ ప్రధానమంత్రిణి

విశాఖపట్టణం, డిసెం 23

సిలోన్ ప్రధాన మంత్రిణి సిరిమావో బండారు నాయకే నేటి మధ్యాహ్నము మద్రాసునుండి బుద్ధగయ వెళ్ళుతూ ఇక్కడికి వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎల్. ఎన్. గుప్త వీరికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు. మహిళా మరియు సాంఘిక సేవా సంస్థలు సిలోన్ ప్రధాన మంత్రిణి పుష్పమాలాలంకృతం చేశాయి. ఇక్కడినుండి ఈమె బుద్ధగయ వెళ్ళినది.

సత్ఫలితాల ఇస్తున్నదని పరిశీలక బృందం వివరణ

ఆంధ్రప్రదేశ్‌లో సాధింపబడుతున్న ప్రగతికి ప్రశంసలు

కొత్త ఢిల్లీ, డిసెం 26

ప్రజాస్వామ్య విజయానికి చేపట్టబడిన పంచాయత్‌రాజ్ ప్రయోగాన్ని సఫలంచేయుటకు అధికారులు అనధికారులు సాధారణ ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారని ఈమధ్య ఆంధ్రప్రదేశ్‌ను పర్యటించిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ స్టడీటీమ్ తన నివేదికలో పేర్కొన్నది.

రాజస్థాన్‌లోవలె ఆంధ్రలోను ఈ ప్రయోగంలో అధికారులు అనధికారులమధ్య కాన్పిస్తున్న సహకారం తమను ముగ్ధుల్ని చేసిందని ప్రజా ప్రతినిధులు పెరుగుతున్న తమ బాధ్యతల గుర్తిస్తున్నారని ఈటీముసూచించినది.

ఆహారోత్పత్తిలోను ప్రాథమిక మరియు ఉన్నతవిద్యా విస్తరణలోను ఆంధ్రలో జిల్లా పరిషత్తులు పంచాయత్ సమితులు గమనార్హమైన పనిని చేశాయని కొన్ని స్థానాలలో హరిజన ప్రత్యేక పాఠశాలలున్నాయని ఇది మాత్రం బాగాలేదని అభిప్రాయపడినది. అస్పృశ్యతా నివారణను సాధించాలని కోరింది. ఆంధ్రప్రదేశ్‌లో హరిజనుల పరిస్థితుల అభివృద్ధికి తగు కృషి జరుగుతూనే ఉన్నది. [illegible]లో పక్కా ఇండ్లు కట్టి ఇవ్వబడినవి. చేతివృత్తులలో వారికి శిక్షణ ఇవ్వబడుతున్నది. పంచాయత్ సమితులు జిల్లా పరిషత్తుల స్థాయిలో హరిజన పంచేమానికై స్థాయీ సంఘాలు కలవు.

ఆంధ్రప్రదేశ్‌లో పూర్వం జిల్లా బోర్డులకుగల కార్యనిర్వహణాధికారాలను జిల్లా పరిషత్తులకు పంచాయత్ సమితులకు ఇవ్వడంసాహసంతో కూడుకొన్న చర్యఅని ఇది సత్ఫలితాలనే ఇచ్చినదని ఈ పరిశీలకబృందం అభ్యర్థించినది. ఈ జిల్లా పరిషత్తు పంచాయత్‌సమితులు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని అభిప్రాయమిచ్చినది.

జిల్లా పరిషత్తుల చైర్‌మెన్‌లు వివిధ స్థాయీ సంఘాలకు జిల్లా కలక్టర్‌లు అధ్యక్షత వహించరాదని తామే వానికి అధ్యక్షత వహించడం బాగుంటుందన్న ప్రతిపాదనను ప్రస్తావిస్తూ ఇది ఇప్పుడే దేయడం అంతగా బాగుండదని రాష్ట్ర ప్రభుత్వం ముందుముందు జిల్లా కలక్టర్లు ఈ బాధ్యతల నిర్వహించకుండా ఉండేలా చేయగలదని హామీ ఇచ్చినటుల ఈ టీము పేర్కొన్నది. జిల్లా పరిషత్తులు సమితుల అనధికార సభ్యులకు శిక్షణఇచ్చే ఏర్పాట్లు చేయాలని అభివృద్ధి పనులకై ప్రభుత్వంనుండే కాక ఈ సంస్థలు ప్రజలనుండి విరాళాల సంపాదించాలని సలహా ఇచ్చినది.

ట్రస్లివిల్లి ప్రభుత్వానికి కైరో దళాలు

కైరో, డిసెం 26

ఐక్య అరబ్ రిపబ్లిక్ కాంగోలో సమితిక్రింద పనిచేస్తున్న తన సైనిక దళాన్ని స్టేన్లివిల్లి రాజధానిగాకల లుముంబా అనుకూల ప్రభుత్వం సేవకై పంపగలదని అఖిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. కొద్ది రోజుల్లో ఈ దళం లియోపాల్డు విల్లినుండి ఉపసంహరింపబడవలసి ఉన్నది. స్టేన్లివిల్లిలోని లుముంబా అనుకూల ప్రభుత్వం కైరో ప్రభుత్వాన్ని ఇట్టి సహాయానికై అభ్యర్థించినదట.

వియంచేన్‌కు లావోస్ రాజు రాక

వియంచేన్, డిసెం 26

లావోస్ రాజు సావాంగ్ వత్తాను లావాంగ్ ప్రాకాంగ్‌నుండి వియంచేన్‌కువచ్చాడు.

సరియైన మార్గప్రత్రొక్కితే బాగు పడవచ్చు

ప్రఖ్యాత దొంగ మనుమనికి ఉన్నత ఉద్యోగం

భోపాల్, డిసెంబర్ 26

నవాబ్‌సింగ్ అనుపేరుబడినదొంగ మనుమడు రంజిత్‌సింగ్ రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్‌చే ఈ మధ్య భాగ్యత గల ప్రభుత్వ ఉద్యోగానికి సెలక్టుచేయబడినాడు. సరియైన త్రోవను అనుసరించిన అభివృద్ధి పొందవచ్చునని ఒక బహిరంగ సభలో ఈ ఉదంతాన్ని రాజస్థాన్ ఉపహోంమంత్రి దీక్షిత్ వెల్లడి చేశారు.

జనవరి 3నలియోపాల్డు విల్లికి హామర్షెల్డు రాక

లియోపాల్డువిల్లి, డిసెం 26

సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డు జనవరి 3వ తేదీన కాంగోపరిస్థితుల స్వయంగా అవగాహన చేసుకోవడానికి ఇక్కడికి రానున్నారు. రెండు రోజులు లియోపాల్డువిల్లిలో శ్రీ రాజేశ్వర దయాళ్ అతిథిగా ఉంటారు. కాసవబుతోను ఇతరముఖ్యులతోను కలుస్తారు. ఇక్కడినుండి హామర్ షెల్డు ప్రిటోరియా వెళ్ళి జాతి విద్వేష విధానంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో సంప్రదిస్తారు.

జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్‌లో రవీంద్ర శతాబ్ది

న్యూఢిల్లీ, డిసెం 26

1961 మే 6వ తేదీన జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ రవీంద్రవాఢ టాగూర్ నూరవ జన్మదినోత్సవాన్ని జరుపగలదు.

యు. పి. కాంగ్రెస్ శోచనీయ స్థితి

ప్రధాని నెహ్రూ తీవ్ర విమర్శ

అలహాబాద్, డిసెం

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లో వివిధ మూఠాలు ఉండటాన్ని ప్రధాని నెహ్రూ నేడు తీవ్రముగా విమర్శించారు. కాంగ్రెస్ వాదులు తమలో తాము పోట్లాడుకుంటే ఈ రాష్ట్రంబాగుపడ జాలదన్నారు.

స్థానిక కాంగ్రెస్ వాదుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ పైనుండి క్రిందివరకు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లో ముఠాలుండటం అతి దురదృష్టకరమైన విషయమని కాంగ్రెస్ వాదులలో అధికార దాహం స్వార్థప్రబలినదని అన్నారు.

రిపబ్లిక్ దినోత్సవం

జీతంతో కూడిన సెలవుదినంగా పరిగణనకు యజమానులకు సూచనలు

న్యూఢిల్లీ, డిసెం 26

ఇదివరకటి రిపబ్లిక్ దినోత్సవాలలో కేంద్ర కార్మిక. ఉపాధికల్పన మంత్రిత్వశాఖ జారీచేసిన సూచనల ప్రకారం, జనవరి 26 వ తేదిన జరిగే రిపబ్లిక్ దినోత్సవాలలో కార్మికులు జీతం నష్టంలేకుండా పాల్గొనేందుకు అనుమతించబడుతున్నారని, యీ సంవత్సరంకూడా భారత ప్రభుత్వం తమ పారిశ్రామిక సంస్థల అధిపతులకు అట్టి ఉత్తర్వే జారీచేసిందని కేంద్ర కార్మిక ఉపాధికల్పన మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. తక్కిన యజమానులు కూడా యీ జాతీయ దినోత్సవాన్ని జీతంతో కూడిన సెలవుదినంగా ప్రకటించి సహకరించగలరని ప్రభుత్వం ఆశిస్తోందని కూడా అందులో వుంది.

కొలంబో ప్రణాళిక

తొలి ప్రాతిపదిక విశేషాలు

కొత్తఢిల్లీ, డిసెం 26

కొలంబో ప్రణాళిక (దక్షిణాసియా, ఆగ్నేయాసియాలలో సహకార ఆర్థిక పురోభివృద్ధికి) 1950 జనవరిలో కొలంబోలో జరిగిన కామన్వెల్తు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో రూపొందించబడింది. ఆ సమావేశానికి భారతదేశం తరపున శ్రీ నెహ్రూ హాజరైనారు.

ఆస్ట్రేలియా, కెనడా, సిలోన్, భారతదేశం, న్యూజిలెండు, పాకిస్తాన్, యునైటెడ్ కింగ్‌డమ్, మలేయా, ఉత్తర బోర్నియో తొలి సభ్యత్వంగల దేశాలు.

ఆ ప్రాంతంలోని దేశాలన్ని సమాన ప్రాతిపదికపై సభ్యత్వాన్ని స్వీకరించడానికి ఆహ్వానించాలని తొలుతనే తలపెట్ట బడింది.

కాలక్రమాన కొలంబో ప్రణాళిక సభ్యుల సంఖ్య 22 కు పెరిగింది. దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియాలకు చెందిన 16 దేశాలు ఆరుబయటి దేశాలు సభ్యులుగా చేరడం జరిగింది

ప్రాంతంలోని 16 దేశాలు: బర్మా, కంబోడియా, సిలోన్, మలేయా, భారతదేశం, ఇండోనేసియా. లావోస్, నేపాల్, పాకిస్తాన్, ఫిలిప్పీను సింగపూర్, థాయ్‌లెండు, వియత్నాం, బ్రూనై, ఉత్తర బోర్నియో తొలి సభ్యత్వంగల దేశాలు.

ప్రాంతం వెలుపలి ఆరుదేశాలు: ఆస్ట్రేలియా. కెనడా. జపాను, న్యూజిలెండు, బ్రిటను, అమెరికా.

కొలంబో ప్రణాళిక కార్యకలాపాలు విస్తరించిన ప్రాంతం జనాభా ప్రపంచ జనాభాలో సుమారు నాల్గవవంతు. ఆ ప్రాంతంలోని మొత్తం జనాభా 1950లో 60 కోట్లుకాగా ఇప్పుడు 70 కోట్లకు పెరిగింది.

(చివరి పేజీ చూడుడు.)

లఘు పారిశ్రామిక పరిశోధనా యూనిట్లు

దేశంలో నాలుగైదు పారిశ్రామిక కేంద్రాలలో నెలకొల్పాలని మనుభాయిషా సూచన

బరోడా, డిసెం 26

కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా ధరల్ని అదుపులో పెట్టేముందు నాణ్యాన్ని అదుపులో పెట్టే ఆశయంతో దేశంలో నాలుగైదు పారిశ్రామిక కేంద్రాలలో లఘు పారిశ్రామిక పరిశోధనా యూనిట్లను నెలకొల్పడం అవసరమని అన్నారు.

అఖిలభారత స్మాల్‌స్కేల్ పెట్టింగు సమావేశాన్ని ప్రారంభిస్తూ అట్టి యూనిట్లకు రు. 15 లక్షల ఋణం యివ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉందని శ్రీషా అన్నారు.

మనదేశంలో వేలాది పరిశ్రమలున్నా వస్తువుల స్థాయిని నిర్ణయించే కంటోళ్లు సంస్థలో గత పదేండ్లుగా 200మంది సభ్యులే చేరనందుకు శ్రీ షా విచారాన్ని వ్యక్త పరిచారు.

కార్మిక సంఘాల పుస్తకాల తనిఖీ

హైదరాబాద్, డిసెం 23

1960సంవత్సరపు భారత కార్మిక సంఘాల (సవరణ) చట్టం నిబంధనల క్రింద, యీ క్రింద పేర్కొనబడిన అధికార్లకు, హారివారిపేర్లకు ఎదురుగా తెలిపిన ప్రాంతాల అధికార పరిధిలో ఏదైనా కార్మిక సంఘానికి సంబంధించిన రిజిస్ట్రేషను సర్టిఫికెటునూ, అకౌంటు పుస్తకాలను రిజిస్టర్లు తదితర పత్రాలను ఆ సంఘం రిజిస్టరు కార్యాలయంలో గానీ లేదా ఆ కార్యాలయానికి పరిధిలోనున్న కంటే తక్కువ దూరంలోనున్న మరే దైనా నిర్దేశిత ప్రాంతంలోగాని తనిఖీ చేయడానికి అధికారం ఇవ్వబడింది.

కార్మికశాఖ అసిస్టెంటు కమిషనర్ మొత్తం రాష్ట్రం, లేబర్ ఆఫీసరు, హైదరాబాదు- సర్కిల్-1 హైదరాబాదు నగరంలో చేరిన ప్రాంతాలు మినహా నిజాంరాజాదు నగరంలోని ప్రాంతాలతోసహా మొత్తం హైదరాబాదు జిల్లా. లేబర్ ఆఫీసరు, హైదరాబాదు- సర్కిలు-2 హైదరాబాదునగరంలోని ప్రదేశాలు, మెదక్, మహబూబ్‌నగరం జిల్లాలు. లేబరు ఆఫీసరు, నిజామాబాదు- నిజామాబాదు జిల్లా. లేబరు ఆఫీసరు, వరంగల్- వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలు (నాగార్జునసాగర్ ప్రాంతం మినహా లేబర్ ఆఫీసర్లు. కరీంనగరం-ఆదిలాబాదు, కరీంనగరం జిల్లాలు. విశాఖపట్నం- శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు. రాజమండ్రి - తూర్పుగోదావరి జిల్లా. ఏలూరు-పశ్చిమ గోదావరి జిల్లా, విజయవాడ - కృష్ణా జిల్లా లేబర్ ఆఫీసరు-గుంటూరు-గుంటూరు జిల్లా. నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతాలు, లేబర్ ఆఫీసరు - అనంతపురం - కర్నూలు, అనంతపురం. కడపజిల్లాలు. నెల్లూరు. నెల్లూరు-చిత్తూరు జిల్లాలు.

పిల్లలలోని ఉత్సాహ శక్తులు

అణచకుండా సన్మార్గం పట్టించాలని ఉపరాష్ట్రపతి ఉద్బోధ

ఇందోర్, డిసెం 23

పిల్లల్ని దైవస్వరూపులుగా పెంచడానికి ఉపాధ్యాయులు, తలిదండ్రులు శ్రద్ధ వహించాలని భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడిక్కడ కోరారు. పిల్లల్లో ఉరకలువేసే ఉత్సాహము, శక్తియుక్తులు పరిపరి విధాల విభిన్న కార్యక్రమాల ద్వారా బయల్పడుతాయి. ఆ ఉత్సాహాన్ని ఆ శక్తిని అణచరాదు. కాని దాన్ని సరైన మార్గంలో ప్రవేశపెట్టాలి అని ఉపరాష్ట్రపతి కోరారు.

గత మాసంలో యిక్కడ జరిగిన భారతీయ మేళా సందర్భంగా బాల వికాస పరిషత్తువారు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ఉపరాష్ట్రపతి బహుమతులుపంచిపెట్టారు.

కుమారి భారతీ రావల్ (8 సంవత్సరాలు) రెండు సంస్కృత శ్లోకాలు చదివి ఉపరాష్ట్రపతికి స్వాగతం తెలిపింది.

లావోస్‌లో ప్రిన్స్ బోనోస్ ప్రభుత్వం

రాజు సావాంగ్ పరిగణన

వియంచేన్, డిసెం 26

లావోస్ రాజు సావాంగ్ వత్తానా నేడు రాయల్ డిక్రీద్వారా ప్రిన్స్ బోనోస్ ప్రధానిగా ఏర్పడినతాత్కాలిక ప్రభుత్వాన్ని తాము గుర్తిస్తున్నట్టు సావన్న ఫామా ఏర్పాటు చేసిన తటస్థ ప్రభుత్వాన్ని రద్దుచేసినట్టు ప్రకటించారు.

.....

బెల్జియంలో సమ్మె ప్రభావం

బ్రిస్సెల్స్, డిసెం 26

ప్రభుత్వ పొదుపు చర్యలకు వ్యతిరేకంగా బెల్జియంలో ప్రారంభమైన సాధారణ సమ్మెవల్ల దేశ పారిశ్రామిక జీవనం పూర్తిగా స్తంభించిపోయినది.

కామన్వెల్తు దేశాల్లో ఇంగ్లీషు

ప్రొఫెసర్ గోకక్ ప్రస్తావన

హైదరాబాద్, డిసెం 26

శాంతి దేశంలో ఇంగ్లీషు భాష వాడకం సమస్య ఒక్క భారత దేశానికి మాత్రమే చెందిన సమస్యకాదనీ ఇతర కామన్వెల్తు రాజ్యాలు కూడా యీ సమస్యను ఎదుర్కొంటున్నాయనీ సెంట్రల్ ఇంగ్లీషు ఇన్‌స్టిట్యూటు డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కె. గోకక్ నిన్న పేర్కొన్నారు.

కర్నాటక శిక్షా సమితివారు గత రాత్రి శ్రీ గోకక్ గౌరవార్థం విందుచేశారు. ఆయన కామన్వెల్తు ఇంగ్లీషు టీచర్ల సమావేశానికి భారత ప్రతినిధిగా హాజరయ్యేందుకు ఉగాండా వెళుతున్నారు. తాను కామన్వెల్తు దేశాలలో ఇంగ్లీషు భాషా బోధనా సమస్యల్నిగురించి పరిశీలించగలనని శ్రీ గోకక్ అన్నారు.

కర్నాటక సాహిత్యమందిర్ వారు కూడా నిన్న శ్రీ నరసింగరావు మాన్వి అధ్యక్షతన తేనీటివిందుచేశారు.

ఫిరోజ్ గాంధి అస్థి నిమజ్జనం

అలహాబాదుకు శ్రీ నెహ్రూరాక

అలహాబాద్, డిసెం 26

తన సొంత పట్టణాన్ని మూడు రోజులు పర్యటించే నిమిత్తం ప్రధాని శ్రీ నెహ్రూ ఈ ఉదయం ఢిల్లీనుండి విమానంలో అలహాబాద్ వచ్చారు. ఆయనవెంట కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధి, మనుమలు రాజీవ్, సంజీవ్‌లుకూడా వచ్చారు. గవర్నర్ డా॥ రామకృష్ణారావు, ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త, అలహాబాద్ మేయర్ శ్రీ బి. ఎన్. పాండే పలువురు కాంగ్రెసు ప్రముఖులు ప్రధాని శ్రీ నెహ్రూకు స్వాగత మిచ్చారు.

విమానాశ్రయంనుండి శ్రీనెహ్రూ తన సొంతగృహం ఆనందభవన్‌కు వెళ్ళారు.

ఈవేళ మధ్యాహ్నం శ్రీనెహ్రూ ఫిరోజ్‌గాంధి అస్థినిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు.

...—

గ్రామాలలో ఎక్కువగా లైబ్రరీలు

యు. పి. గవర్నరు

డా॥ బి. రామకృష్ణరావు ప్రసంగం

వారణాసి, డిసెం 25

గ్రామ ప్రాంతాల్లో ఇతోధికంగా గ్రంథాలయాల్ని ఏర్పాటు చేయాలనీ లైబ్రరీ శాస్త్రంలో నిష్ణాతులైన వారు నవీన సాంకేతిక వ్యవహారాల్ని దృష్టిలో ఉంచుకొని తగు అభివృద్ధి విషయమై శ్రద్ధవహించాలనీ యు.పి. గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావు అన్నారు.

అఖిల యు.పి. గ్రంథాలయ మహాసభను కాశీ హిందూ విశ్వవిద్యాలయములో గత సాయంత్రం ప్రారంభిస్తూ డా॥ రామకృష్ణరావు వేగవంతమైన ప్రగతిని గమనిస్తూ తదనుగుణంగా విజ్ఞానాన్ని ఆర్జించుకోడానికి గ్రంథాలయాలు యువకులకు శిక్షణ కేంద్రాలుగా ఉండాలన్నారు. ఈ మహాసభకు వందమంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

రు. 6/- రిస్ట్ వాచ్



15 జువల్సు రిస్టు వాచీ సైన్‌సిస్టంతో 10 సంవత్సరముల గ్యారంటీ యివ్వబడినట్టిది రు. 6/- లకే లభించును.

పోస్టేజి రు. 1-25 అదనం.

నోటు:- సరైన అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency,
(G. P.) P. O. A. T. Mill
DELHI.

9 వ సంయుక్త వారము
రిఃఖ్లిక్ ఫిలిమ్స్
కోహినూర్
తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి, కమ్‌కుమ్.
జమ్‌ఖుద్ మహల్
హైద్రాబాద్
నేడు 3 ఆటలు: 3.15, 6-15, 9-45
అశోక్ హైద్రాబాద్
అజంతా సికింద్రాబాద్
ఆటలు 6-15, 9-45 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.
వైజాంలో, భగవాన్‌దాస్ లక్ష్మీచంద్-సికింద్రాబాద్‌చే విడుదల.

శార్వరి సం॥ పుష్య శు॥ దశమి
రా 8-4 అశ్విని రా 9-18
సా వ 5-28 మొ॥ 7-8 వరకు
(శాలివాహన శకము: 6-10-882)
1960 డిశంబరు 27 మంగళవారము

"విని వినని వాడు పోలెను
గని కానని వాడపోలెఁ
గావలయు విభుం డొన
రింపఁ దలంచినపని కను
వగునంచకు నధ్యేయుం
డై జనులయెడన్."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1960 డిసెంబర్ 27

మంగళవారము

ప్రస్తుతావశ్యకత

పరివర్తన నిత్యవృత్తిగా కల ఈ ప్రపంచంలో కొంగ్రొత్త సమస్యలు, పరిణామాలు, ఏర్పడుతూ వుండటం సహజం. నేడున్న సమస్యలు రేపుండబోవు ఒక సమస్యను పరిష్కరించాలని తలంచినంతలోనే మరొక టి ఉత్పన్నమై పరిష్కారాన్ని ఎదురుచూస్తూ వుంటుంది.

మన దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన గత పదమూడు సంవత్సరాల కాలంలో పొరుగు దేశాలలోను అంతర్జాతీయముగాను ఎన్నో పరిణామాలు, మార్పులు వచ్చాయి. పాత ప్రభుత్వాలుపోయి కొంగ్రొత్తవి వచ్చాయి. కొన్ని దేశాలు బానిసత్వమునుండి విడివడి ప్రజాస్వామ్యంలో అడుగిడి ప్రజాక్షేమ సాధనకు పునాదులు వేసుకొంటే మరికొన్ని ప్రజాస్వామ్యంనుండి నిరంకుశత్వంలోనికి, సైనిక పాలనలోనికి వెళ్ళాయి.

ఈమధ్యనే నేపాల్‌లో రాజు మహేంద్ర సర్వాధికారాలను స్వీకరించాడు. ఇథోపియాలో సైనిక తిరుగుబాటుఅణచబడింది. సౌదీ అరేబియాలో రాజు మంత్రిత్వబాధ్యతల స్వయంగా తానే తీసుకున్నాడు. కాంగో, లావోస్‌లందు అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉన్నది; ఈ దేశాలలో శాంతి పరిపోషణ ఎప్పుడో ఐక్యరాజ్యసమితిని, ఇవి ఎక్కడికి లాగుకొని వెళ్ళుతాయో అనూహ్యంగా ఉన్నది.

పొరుగుదేశాలందు పరిస్థితులు ఇలాఉన్నా క్షణక్షణ పరివర్తనను పొందుతున్నా మనంసుస్థిరమైన ప్రభుత్వాన్ని కలిగి ప్రజాస్వామ్య ప్రయోగాన్ని అతి విజయవంతముగా నిర్వహిస్తున్నాం. సమాజాభివృద్ధి పనులు పంచాయత్ పరిపాలనవల్ల గ్రామజీవనంలో క్రొత్త ఉత్సాహాన్ని, చైతన్యాన్ని ప్రవేశపెట్టాము. పంచవర్ష ప్రణాళికలద్వారా దేశాభివృద్ధికి నిర్మాణాత్మకమైన కృషి జరుపుతున్నాం.

అభివృద్ధి కృషి ఒకవైపు ఇలా కొనసాగుతున్నా. కొంతకాలంనుండి విచ్ఛిన్నకర శక్తులు గూడా తలెత్తుతుండక పోలేదు. కుల, మత, భాషా ప్రాంతీయ మానాలు, సంకుచిత త్వాలు పెచ్చు పెరిగే ధోరణులు కొనసాగిస్తున్నాయి. కావున వీటిని అరికట్టి జాతీయ సమైక్యతాసాధనకు నడుం కట్టవలసి ఉన్నదని పదే పదే చెప్పవలసిన అగత్యం ఏర్పడుతున్నది.

ప్రశాంత పరిస్థితులు, ఐక్యతాభావంతోనే మనం అభివృద్ధిని పూరించుకొనగలుగుతామన్నది సుస్పష్టమైన అంశం. ఆంతరంగిక కలహాలు, స్పర్థలు అనర్థదాయకములు. జైపూర్‌లో యువజన కాంగ్రెస్ మహాసభలు ప్రారంభిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు ఇచ్చిన సందేశం ఎంతో సముచితంగాను, ప్రస్తుత పరిస్థితులకు అవసరమైనదిగాను ఉన్నది.

ఆర్థిక, సాంఘిక పారిశ్రామికాభివృద్ధి సాధనకు ప్రజలలో ఐక్యతాభావము ఉండవలెను. ప్రభుత్వ కార్యక్రమాలకు వారు ఇచ్చే సహకారంవల్లనే తీవ్రగతిన సంక్షేమాన్ని సాధించగలము. అప్పుడే ప్రజలు ప్రజాస్వామిక ఫలితాలు అనుభవించగలుగుతారనడంలో సందేహంలేదు. పొరుగు దేశాలలో ఏర్పడుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని యువతరం వారు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను. అప్పుడే మన త్యాగాలు ఫలించగలవు.

యువజనులు ఉదాత్తమైన గుణాలను అలవరచుకొనడంతోపాటు దేశాభివృద్ధికార్యక్రమములందు అధిక ఆసక్తిని తీసుకొని నిర్దిష్టంగా కొంత పనిని చేసి చూపించవలసి యున్నది. ప్రాంతీయ వ్యక్తిగత ప్రయోజనాలకన్నా జాతి ప్రయోజనాలు మిన్న అన్న అంశాన్ని అంతా గ్రహించవలెను. అప్పుడే దేశం బాగుపడగలదు ఇదే దేశం మరియు ప్రజలయొక్క కర్తవ్యము, విస్తృత అవశ్యకతగూడా.

సౌరశక్తితో ఎడారికి నీటి సదుపాయం

మాస్కో, డిసెం 26

ఎడారినిపాసికి, ఎడారిలో ప్రయాణీకుడికి సూర్యుడుబద్ధశత్రువు. కాబట్టి వారికి అత్యవసరమయిన నీటి సదుపాయం కలిగించడానికి సూర్యున్నే ఉపయోగించుకోవడానికై సోవియట్ మధ్య ఆసియాలోని ఎడారులలో "సోలార్ ఒయాసిస్"ల నిర్మాణానికి పథకాలు వేయబడ్డాయి. ఇందుకవసరమైన యంత్ర సామగ్రి అప్పుడేతైన్ చేయబడిందని మాస్కోలోని విద్యుచ్ఛక్తి సంస్థకు చెందిన ప్రొఫెసర్ వాలెంటిన్ జామ్ తెలియజేశారు.

ఎడారి భూముల అభివృద్ధికి సూర్యరశ్మిని ఉపయోగించడములో సోవియట్ దేశం ప్రపంచానికొక దృష్టాంతం చూపాలని ఆయనన్నారు.

ప్రపంచంలో గల 5 కోట్లఎకరాల ఎడారి భూమిలో సుమారు 75 లక్షల ఎకరాలు సోవియట్ దేశంలో వున్నాయి. కాబట్టి వాటిని సాగులోకి తేవడం లాభదాయకమే. ఎడారులలో యిప్పుడున్న ఒయాసిస్సుల మూలముగా ప్రపంచ పత్తిఉత్పత్తిలో దాదాపు నాల్గవవంతు వుత్పత్తి జరుగుతుంది. పత్తిసంటకు అనితగిన ప్రదేశాలు.

గంటకు 2,000మయిళ్లు పోయే విమానం

లండన్, డిసెం 26

గంటకు 2 000 మైళ్లు పోయేవిమానం "ఫ్లేమింగ్ పెన్సిల్" పరీక్ష వచ్చే సంవత్సరం ప్రారంభంలో జర్గుతుంది. దీనిపేరు బ్రిస్టల్ 188. దాని "ఫ్లేమింగ్ పెన్సిల్"అనిఅంటూంటారు మామూలుగా. విమానమంతా స్టైయిన్‌లెస్ స్టీల్‌తోనూ సిరామిక్స్‌తోనూ నిర్మించారు. గంటకు 1,400 మైళ్ల వేగములోనే విమానాలను మామూలుగా నిర్మించే లోహ మిశ్రమాలు కరిగిపోతయ్. ఈ విమానం నడిపే పైలట్ గదిలో సమశీతల సౌకర్యాలుంటయ్ ఈ విమానం అతివేగంగా పోతూంటే జరిగే సమాచారాలను భూమి మీదికి టెలివిజన్‌ద్వారా ప్రసారంచేసే సౌకర్యం ఉంటుంది.

.....

సింగపూర్‌లో ధనిక చైనావ్యాపారిఅపహరణ

సింగపూర్, డిసెం 26

క్రిస్మస్ ఉత్సవాలకు వెడుతుండగా లియంగ్ సెంగ్ (48) అనే ధనిక చైనీ వ్యాపారిని ఒక రహస్య సంస్థవారు అపహరించి పెద్ద మొత్తం యిస్తే విడుదల చేస్తామని తెలియజేశారు.

సింగపూర్‌లో గత 8 మాసాలలో 11 గురు యీవిధంగా అపహరించబడినారు.

కాంగ్రెసుకు ద్రోహం తలపెట్టితే సంస్థనుండి తరిమి వేయండి

ఏలూరులో శ్రీ పళ్లంరాజు సన్మానసభలో మంత్రి శ్రీ అల్లూరి ప్రసంగం

ఏలూరు డిసెం 26

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆవరణములో రాష్ట్రపబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన 28 వ తేదీ రాత్రి గొప్ప బహిరంగసభ జరిగింది.

శ్రీ అల్లూరిమాట్లాడుతూ శాకలు తీరిన యోధుడు అయిన శ్రీ పళ్లంరాజు గారికి ఇక్కడ మీరు సన్మానం చేయడంమంటే నిజాయితీని, త్యాగాన్ని, దేశభక్తిని గౌరవించడం అనుమాట. ఏలూరు పేరు ప్రతిష్ఠలున్న పట్టణం ఆ గౌరవాన్ని మీరు ఎల్లవేళలా నిలబెట్టుకోవాలి" అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ "ఇక్కడ యన్. సి. సి. బాలికలు గైడ్స్‌ఇచ్చిన స్వాగతం చూస్తే భారతదేశానికి ఉజ్వలమైన భవిష్యత్ వుందనిపిస్తోంది. విద్య వినయం నేర్పాలి. అదిలేకపోతే విద్య నిరుపయోగం అయిపోతుంది. ఈ బాలికలనుచూసి మిగిలినవారు కూడా నేర్చుకోవలసివుంది" అన్నారు.

ఆయన రాజకీయాలు ప్రస్తావించి శ్రీ పళ్లంరాజుగారి హయాంలో ప్రజానీకంలో కాంగ్రెసుకు అఖండమైన కీర్తి సంపాదించగలన్న విశ్వాసం వారుకు వుంది. మీ సహకారం వారికి తప్పకుండా యివ్వాలి. అన్నారు. జిల్లాలో వున్న వివిధ ప్రాంతాల ప్రజలకు సదుపాయాలు కల్గించడానికి ప్రయత్నిస్తున్నాం. ప్రాజెక్టులు, రిజర్వాయర్‌లుకట్టి, ప్రజలఅవసరాలు తీర్చుతున్నాం. ముఖ్య మంత్రిగావున్నా, మంత్రిగా వున్నవారుగు ప్రాంతాలకూ, పది మందికి ప్రయోజనకరమైన పనులు చేయాలి. చేయాలనే మాకు వుంటుంది. ఈ పదవులు ఎప్పుడూ శాశ్వతంగా వుండేవి కావని మీకూ తెలుసు. ఇవి వంశపారంపర్య హక్కుకాదు. పళ్లంరాజు మంత్రి ఎన్నో మంచి పనులు చేశారని అంటే మాకు జాలు, అలా [illegible] పనిచేయాలనే సంకల్పంతోనే వేయి ముందుకు నడుస్తున్నాం అందుకు సహకారం, సానుభూతి వుంటే ప్రజాహిత కార్యక్రమాలు మేము పూర్తిచేయగల్గుతాం. శ్రీ సంజీవయ్య ఇంకా ఇట్లా అన్నారు: "ఆవుకోట్ల కన్నులు మమ్మల్ని పరిశీలిస్తున్నాయని మాకు తెల్సు. మాలో తప్పులుంటే చెప్పండి. ఎవరో, ఎవరో చెప్పకుండా మమ్మల్ని విమర్శించకండి. పొరపాట్లు మానవ సహజమే. ఏదైనా జర్గితే జరగవచ్చు నావయస్సు చిన్నది. [illegible]న్న అనుభవం తక్కువ. అయి[illegible]ప్పులు జర్గితే సరిదిద్దుకుంటాను." [illegible]యన ప్రస్తావించారు.

శ్రీ పళ్లంరాజును వివిధ సంస్థలవారు, సంఘాలవారు పుష్పమాలలతో సన్మానించారు. ఇదే సమయంలో నాట్యకోవిదుడు శ్రీ కోరాడకు కూడా సన్మానం జర్గింది. శ్రీ కోరాడ తనకు జర్గిన సన్మానానికి కృతజ్ఞత వెల్లడిస్తూ "ఒక రాజకీయ వేదికపై ఒక కళాకారుని సన్మానించడం నిజంగా ఇది అపూర్వ విషయం. ఒక శ్రామిక కుటుంబంలో పుట్టిన నాలాంటి నిరుపేదకు ఈ బహుమానం లభించినందుకు నేను నిజంగా గర్వపడుతున్నాను." అన్నారు.

శ్రీ పళ్లంరాజు తమ కృతజ్ఞత వెల్లడిస్తూ "ప్రజలు, కాంగ్రెసు వాదులు నాపైచాలా భారం మోపారు. నామీద పెద్ద పెద్ద ఆశలు పెట్టుకున్నారు, నేనంత సమర్థతతో నిర్వహించ లేకపోయినా, ప్రజాసేవకుల్ని త్యాగధనుల్ని కాంగ్రెసు అభ్యర్థులుగా వచ్చేఎన్నికల్లో మీ ముందు పెట్టగలను. మీ సహకారం దేశం యొక్క ప్రతిష్ఠను పెంచగలదని ఆశిస్తున్నాను" అన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తిరిగి తుదకు మాట్లాడుతూ తన చిరునవ్వు, ఆదరణ, ప్రేమ, క్రమశిక్షణ ద్వారా శ్రీ పళ్లంరాజు ఆకర్షిస్తారు: 40 సంవత్సరాలు దేశంకోసం త్యాగం చేశారు. ఇంతటి త్యాగి కూడా ఎన్నడూ అధికారం కోసం ప్రాకులాడలేదు.

శ్రీ నరోత్తమరెడ్డిది తప్పు అయినా కాకపోయినా రాజకీయాల్లో ఐక్యత కోసం, స్థిరత్వం కోసం ఆయన్ని తప్పించి, శ్రీ పళ్లంరాజు నాయకత్వం గాపన్నుకున్నాం. కాంగ్రెస్ కోసం పుట్టాను. కాంగ్రెస్ కోసమే, ఐక్యత కోసమే ఈ బాధ్యత స్వీకరిస్తానని శ్రీ పళ్లంరాజు అన్నప్పుడు నావళ్ళు జలదరించింది. అలాంటిపళ్లంరాజు ఎన్నిక తర్వాత ఇక వివిధ పోకడలకు తావెక్కడ!

అయినా మీసమక్షంలో ఈకేంద్రం నుంచి "పళ్లంరాజుగారూ, ఆనేరారోపణలు తెప్పించండి. విచారించండి. కాంగ్రెస్ సంస్థకు ద్రోహం తలపెట్టినవారిని రాజకీయాల్లోంచి తరిమివేయండి (హర్షధ్వనులు) అదినాతోనే ప్రారంభించండి. బహిరంగంగా చెప్పదల్చుకున్నాను. ఈ 12 మాసాలు ఎవరు ఏయే తప్పులు చేశారో విచారించండి. శిక్షలు విధించండి. అలా తప్పు చేస్తే 6 సంవత్సరాలపాటు కాంగ్రెస్ నుంచి తొలగించడానికి ప్రయత్నించండి. కల్పితమైన ఆరోపణ చేసిన వ్యక్తుల్ని క్షమించకండి త్యాగానికి, అనుభవానికి మీరు పేరు గడించారు. నేను పొగడుతున్నానని అనుకోకండి. నేను ఎవరి దయాదాక్షిణ్యాల మీదా ఆధారపడిలేను. ఒక సంస్థలో, సైన్యంలో క్రమశిక్షణ లేకపోతే అల్లకల్లోలమే. అందుకే నేను తప్పు చేసినా, మరొకరు తప్పు చేసినా ఒకటే మీరు ఏమి చేయుమని చెప్పితే అది చేయడానికి సిద్ధంగావున్నా" నని "ఒక సైనికుడుగా సిద్ధంగావున్నా"నని అన్నారు.

ఇదే సభలో శ్రీ యన్. రామచంద్రారెడ్డి శ్రీమతి అమ్మన్నరాజా కూడా మాట్లాడారు. (ప్ర. వి)

—...

రాజకీయ, ఆర్థిక పరిస్థితిపై దృక్పథం

కమ్యూనిస్టు పార్టీ విధాన ప్రకటన వెలువడుతుందట

బొంబాయి, డిసెం 23

గతరాత్రి యిక్కడ మూడు రోజుల సమావేశాన్ని ప్రారంభించిన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఆర్థిక, రాజకీయ పరిస్థితిపై ఒక విధానప్రకటనను విడుదల చేస్తుందని భావించబడుతుంది.

ఆ ప్రకటన 1962 పార్టీ ఎన్నికల ప్రణాళికగా ఉంటుందని కమ్యూనిస్టు వర్గాల వారంటున్నారు. ఆ తరువాత యీ ప్రకటన ధృవీకరణకై వచ్చే సంవత్సర ప్రారంభంలో జరగనున్న పార్టీ మహాసభ ముందుంచబడుతుంది.

అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిని, మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల సమావేశాన్ని కూడ సమీక్షిస్తారు. కార్యవర్గ సమావేశానంతరం పార్టీ జాతీయ కౌన్సిలో వాల్గు రోజుల సమావేశం జరుగుతుంది.

అన్యాయంగా డబ్బు వసూలు చేయం

ఆర్థిక మంత్రి వివరణ

విజయవాడ, డిసెం 26

"వ్యాపారస్తుల వద్ద నుంచి ప్రభుత్వానికి రాకూడని డబ్బును అన్యాయంగా వసూలు చేద్దామనే ఉద్దేశ్యం లేదు. ప్రజాస్వామ్యంలో నిరంకుశత్వానికి తావులేదు" అని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిసాయంత్రం విజయవాడ వాణిజ్య పరిశ్రమలమండలి అయిదవ వార్షికసభను ప్రారంభిస్తూ అన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీ తుమ్మల పల్లి వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు సభికులను ఆహ్వానించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుకూడ ప్రసంగించారు.

శ్రీ పచ్చి పులుసు వెంకటనుబ్బారావు అభివందనలు తెలిపారు.

ఎక్సైజు శాఖకు మద్యనిషేధ శాఖ బదిలీ

1961 ఫిబ్రవరి నుంచి ఇప్పుడు పోలీసుశాఖ క్రిందవున్న మద్యనిషేధ శాఖ తిరిగి ఎక్సైజుశాఖ క్రిందకు బదలాయించడానికి ప్రభుత్వంనిర్ణయించిందని శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఇక్కడ వెల్లడించారు.

ఆపయిరు మద్యనిషేధ శాఖ రెవెన్యూబోర్డు సభ్యుడైన ఎక్సైజు కమిషనర్ అధికారంక్రింద పనిచేస్తుంది.

యువజన సంఘ సమావేశం

విజయవాడ పట్టణ యువజన సంఘం 9వ మహాసభలు నిన్న శ్రీ ఎస్ ఆప్పారావు అధ్యక్షతన ఆరండల్ సత్రములో జరిగినవి. శ్రీ చిట్టినేని జనార్దనరావు సభలు ప్రారంభించారు. శ్రీ వాపిరెడ్డి సత్యనారాయణ ప్రసంగించారు.

నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు ప్రసంగిస్తూ భారత దేశం యొక్క సాంస్కృతిక ప్రాభవాన్ని ప్రపంచంలో వెదజల్లడానికి ఆంధ్ర యువకులు పటిష్ఠంగా కృషి చేయాలన్నారు. శ్రీ ఎం. పాండురంగారావు నివేదికను చదివారు. (స్వ. వి)

—

బిహార్‌లోకి శ్రీ వినోబాభావే ప్రవేశం

దుర్గావతి (బిహార్), డిసెం 26

ఆచార్య వినోబాభావే యు. పి. నుండి బిహార్ రాష్ట్రంలో ప్రవేశించారు. శ్రీమతి ప్రభావతి జయప్రకాశ్ మరికొందరు భూదానోద్యమ నాయకులు, మరి యెయ్యిమంది ప్రజలు ఆయనకు ఘన స్వాగత మిచ్చారు.

అస్పృశ్యతా నివారణలో స్త్రీల ప్రముఖ పాత్ర

వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధ

హైద్రాబాద్, డిసెం 26

అస్పృశ్యతా నివారణ ఉద్యమంలో స్త్రీలు ప్రముఖ పాత్ర వహించాల్సిందిగా కార్మిక, వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు సూచించారు.

జాతికి సేవ చేయుటకై వివిధ సాంఘిక కార్యకలాపాల్లో విరివిగా పాల్గొని జాతి సమానత్వాన్ని సాధించాలన్నారు,

గోల్కొండ వార్డులో దళిత జాతుల సభలో ప్రసంగిస్తూ అస్పృశ్యతా నివారణకు ప్రజల సహకారం లేనిదే ప్రభుత్వము తలపెట్టిన యీ కార్యక్రమము సంపూర్తిగా నేరవేరజాలదనీ, కనుక సాంఘిక సేవా కర్తలు ముఖ్యంగా మహిళలు ఇందులో పాల్గొనాలన్నారు: శ్రీ రామచంద్రారెడ్డి.

ఈ సభకు శ్రీ కొత్తూరి సీతయ్య గుప్త (యం. ఎల్. సి) అధ్యక్షత వహించారు. కార్పొరేషనులోని వార్డు సభ్యుడు శ్రీ సి. పాండు శివయ్య హరిజన వాడకు 40 ఎకరాల గైరాన్ భూమినిప్పించాల్సిందిగా ఒక విజ్ఞాపన పత్రాన్ని మంత్రికి సమర్పించారు.

నగర కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ బి. రామ్‌దేవ్ మాట్లాడుతూ కార్యకర్తలు దీనినొక నిర్మాణ కార్యక్రమముగా గుర్తించి ప్రతి రోజూ ఏదోయొక రూపంలో సాంఘిక సేవ చేయాలనీ, అస్పృశ్యతను నివారించుటకుఎక్కువ ప్రచారం కావాలన్నారు

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సి. పెంటదాస్ స్వాగతం చెప్పారు. శ్రీ కె. వెంకటస్వామి నివేదికను సమర్పించారు.

శ్రీ రాంధయాన్ సింగ్, లక్ష్మణ్ సింగ్, ఈశ్వర్ రాజ్ తదితరులు ప్రసంగించారు. శ్రీ ప్రేమదాస్ వందన సమర్పణం చేశారు,

సముద్రపు నీటిని మంచినీరుగా మార్చే కొత్త సాధనం

మాస్కో, డిసెం 26

"ఎక్కడ చూసినా నీరే కాని త్రాగడానికొక చుక్కయినా లేదు" అనే వద్యం చాల మందికి తెలుసు. ఇప్పుడు నల్లసముద్రంలో ఒక సోవియట్ నౌకలో ప్రయాణం చేస్తున్న వారీవిధంగా విచారపడ నక్కరలేదు. ఎందుకంటే వారు హాయిగా సముద్రపునీరే త్రాగుతున్నారు.

సోవియట్ దేశంలో తయారయిన ఒక యంత్రసాధనం సముద్రపు నీటిని మంచి నీరుగా మారుస్తున్నది. ఈ యంత్రంలో పోలిమిర్ ఫిల్టర్లు అమర్చబడ్డాయి, ఈఫిల్టర్లు సముద్రపు నీటిని పరిశుభ్రంచేసి త్రాగేనీరుగా మారుస్తాయి. ఇది గంటకు సుమారు 110 గేలన్ల సముద్రపునీటిని మంచినీరుగా చేస్తుంది.

ఈపద్ధతి నమ్మకమైనదని నిరూపితమైనది. ఇలాంటియంత్రాలను ఎక్కువగా తయారు చేస్తూ దూర ప్రయాణాలుచేసే నౌకలకు మంచినీటిసమస్య మరివుండదు.

ఈ "ఐయొనైట్" ఫిల్టర్లను యితరవిధాలుగా కూడా ఉపయోగించవచ్చును.

—

ఉద్యానాభివృద్ధి బోర్డు

మద్రాసు, డిసెం 26

న్యూఢిల్లీలోని ఉద్యానాభివృద్ధి బోర్డులో సభ్యునిగా శ్రీ యం. బాపినీడును నియమించారు. 1961 జనవరి 8 న లక్నోలో జరుగనున్న ఈ బోర్డు సమావేశానికి వీరు హాజరవుతారు. భారతదేశంలో నున్న వ్యవసాయ కళాశాలలలో పాఠ్య ప్రణాళికకు సంబంధించి ఒక తీర్మానాన్ని ప్రవేశపెడతారు,



అమెరికా విడుదల చేసిన ఎక్స్‌ప్లోరర్ 8 అనే రాకెట్ లోపలి భాగాల్ని శాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్న దృశ్యము.

టెలిఫోన్, టెలిగ్రాం సౌకర్యాలఅభివృద్ధి

ఆధునిక నాగరికదేశం దేనికీ తీసిపోనివిధంగా చేయాలని భారతప్రభుత్వ సంకల్పం

జైపూర్, డిసెంబర్ 26

టెలిఫోన్, టెలికమ్యూనికేషన్ల సౌకర్యాల విషయమై ఆధునిక నాగరిక దేశము దేనికీ తీసిపోని విధముగా భారతదేశాన్ని రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వము శక్తికొలదీ పాటుపడుతున్నదని కేంద్ర రవాణాలమంత్రి డా॥ పి. సుబ్బరాయన్ నేడిక్కడ జి. పి. ఓ. కు ప్రారంభోత్సవముచేస్తూ ఉద్ఘాటించారు.

తంతి తపాలాలకు సంబంధించినంత వరకూ నేడు మన దేశము ఆసియాలోని యితర దేశాలకంటె పురోగమించినదని తాను చెప్పగలనన్నారు. స్వాతంత్ర్యానంతరము తంతి తపాలా శాఖ సౌకర్యాల్ని అధికము చేశామన్నారు. స్వాతంత్ర్యానంతరము టెలిఫోన్ సౌకర్యాలు 600 శాతం ఎక్కువయిన పన్నారు. భారత టెలిఫోన్ పరిశ్రమ మంచి అభివృద్ధిని సాధించినదన్నారు. మరో టెలిఫోన్ ఫ్యాక్టరీ వెలకొల్పబడుతుందనీ, మద్రాసులో ఒక టెలిప్రింటర్ ఫ్యాక్టరీ స్థాపించబడుతుందనీ ఆయన వెల్లడించారు.

—

సింగరేణి గనులకు స్కాట్లెండ్ నుంచి యంత్రాలు

లండన్, డిసెం 26

గనులలోపలికి బయటికి సామాన్లను చేరవేసే యంత్రాలను స్కాట్లెండ్‌లోని కారన్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లోని సింగరేణి గనులకు వచ్చేసంవత్సరం ప్రారంభంలో సప్లయి చేస్తుంది. "వ్రాలేజ్ గేర్స్" అంటారు వీటిని. 18 యంత్రాలను సప్లయి చేస్తారు. ఒక్కొక్కదాని ఖరీదు పౌ 4,000. గంటకు 4 మైళ్ళ వేగంతో వాటిని పైకి లాగుతాయి. ఈ యంత్రాలు వాటికి చివర రవాణా సాధనం ఉంటుంది, మోటారు నిమిషానికి 460 చుట్లు తిరుగుతుంది గేర్లు పనిచేసేప్పుడు ధ్వని రాదు. మధ్య మధ్య ఆగకుండా చాలాసేపు పని చేస్తవి.

—

అఖిలభారత వాణిజ్య మహాసభలు

డిసెం 28 నుండి జబల్‌పూరులో

జబల్‌పూర్, డిసెం 26

డిసెంబర్ 28 న అఖిల భారత వాణిజ్య మహాసభకు ఇక్కడ భారత వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ మురుగప్ప చెట్టియార్ ప్రారంభోత్సవము చేస్తారు. మూడురోజులపాటు జరిగే యీ మహాసభలకు అలహాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ ఎ. ఎన్. అగర్వాల్ అధ్యక్షతవహిస్తారు.

వివిధ విశ్వవిద్యాలయాల వాణిజ్య, ఆర్థికశాఖల ప్రొఫెసర్లు హాజరవుతారు.

—

శీతాఫల వృక్ష సంరక్షణ కృషి

మల్లెపల్లి, డిసెం 26

షాద్‌నగర్ తాలూకా మల్లెపల్లి గ్రామంలో యువకమండలి సభ్యులందరు చేరి సీతాఫల వృక్ష సంరక్షణ గురించి గ్రామంలో ప్రచారంచేశారు. ఈ విషయంలో శ్రీ నార్సింహారెడ్డి (పట్వారి) శ్రీ సీతారాంరెడ్డి (సర్‌పంచ్) శ్రీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సంరక్షణ కార్యక్రమాన్ని ఉల్లంఘించిసీతాఫలవృక్షములనుకొట్టిన వారినుండి కొంతడబ్బు ధర్మ ఖర్చుగా తీసుకొని రాత్రిపాఠశాల బీదలవిద్యార్థులకు గురించి ఖర్చు చేయబడుచున్నది.

మద్రాసు, వాలీబాల్ జట్ల ప్రయాణం

హైద్రాబాదు, డిసెం 26

మద్రాసులో డిసెంబరు 28 నుండి జనవరి 1 వరకు జరుగనున్న జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొడానికై హైద్రాబాద్ సీనియర్, జూనియర్, మహిళల జట్లు నిన్న ప్రయాణమై వెళ్ళాయి.

సీనియర్ జట్టు: [illegible] (కెప్టెన్), [illegible], [illegible

ఆకాశవాణి

హైదరాబాద్ ఎ -

405.4 మీ (740 కిలోసై)

బుధవారం డిసెంబర్ 28

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని: వేంకటేశ్వరగద్యం, 7-00 తె-వా, 7-15 పి. ఎస్. లక్ష్మి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్, 8 45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి కిలే). 1.00 మహిళా సమాజం, 1.30 పాండురంగ్ పరాలే: సితార్, 1-50 తె-వా, 2-00 పాండురంగ్ పరాలే: సితార్. 2.10 ఉ.వా, 2-20 పాండురంగ్ పరాలే: సితార్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో నాటిక ఘుఘుల్, 6-45 ఆంగ్ల ప్రసంగం, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్, 7-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి కిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ కార్యక్రమము, 10-00 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి కిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హాయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 2-00 పి. ఎస్. లక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9 00 ఆం-వా, 9-15 వార్తావాహిని, 9-30 హైదరాబాద్ ఎ వలె. 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు. 6-35 తిరుప్పావై: 6-40 భక్తి

[illegible] రైల్వే

[illegible] శాఖ

టెం[illegible] నోటీసు

దిగువ మదాహరించిన పనులకు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారి చే 25-1-1961 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు అందునట్లు ప్రత్యేక సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సా॥ 3-0 గం. తెరువబడును.

వరుస నం.	పనివివరములు.	టెండర్ నెం.	డిపాజిట్ మొత్తం
[illegible]	[illegible]పేట- ఉద్యోగుల క్వార్టర్స్ విద్యుదీకరణ (పాత ఎస్. ఎస్. ఎస్. ఆర్. రకం)	SC/L/248/P/11	రు. 1915/-
2.	ఖాజీపేట- ఆర్. బి. 1 వ రకం క్వార్టర్స్ 44 యూనిట్ల విద్యుదీకరణ.	SC/WE/602/W/64/L/50	రు. 29 /-
3.	ఖాజీపేట- ఆర్. బి. 1 వ రకం 20 యూనిట్లు. రెండవ రకం క్వార్టర్స్ ఆర్. బి 4 యూనిట్ల విద్యుదీకరణ.	SC/L/243/P/18	రు. 140/-
4.	పూర్ణా- పాత ఎస్సెస్టెస్ ఎస్. ఎస్. ఆర్. రకం సిబ్బంది క్వార్టర్స్ విద్యుదీకరణ.	SC/L/243/P/12	రు. 2490/
5.	పూర్ణా- ఆర్. బి. రెండో రకం క్వార్టర్ 15 యూనిట్ల విద్యుదీకరణ.	SC/W/602/PAU/L/112	రు. 150/-
6.	సికింద్రాబాద్- సిబ్బంది క్వార్టర్స్ (పాత ఎస్సెస్ పాలన రకం ఎస్. ఆర్ రకం) విద్యుదీకరణ.	SC/L/243/P/29	రు. 4945/-

[illegible] టెండరు డాక్యుమెంట్లు ప్రతి దానికి (పోస్టల్ ఛార్జీలతోసహా) రు. 5/- గదు లేక మణియార్డరుద్వారా చెల్లించిన (వాపసు యివ్వబడవు) డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్) సికింద్రాబాద్ నుండి 24-1-1961 మధ్యాహ్నం 1-0 గం. వరకు పొందవచ్చును.

7 వ సంయుక్త వారము

విఠల్ ప్రొడక్షన్సు వారి: కనకదుర్గ పూజా మహిమ

తా: కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి.

రాహత్ ముషీరాబాదు. చిత్ర సికింద్రాబాదు లక్ష్మీవరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

తదుపరి మార్పు: ప్రభాత్ - నిజామాబాద్.

త్వరలో: తీరందాజ్ - కరీంనగర్.

(Nima) —పూర్ణా రిలీజ్.

శ్రీ కాశీకృష్ణాచార్య సన్మానసభ

గుంటూరు, డిసెం 26

భారత-రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ శ్రీ కాశీ కృష్ణాచార్యులను "సంస్కృత సహృదయ" భావనముతో సన్మానించినారు. గుంటూరు పట్టణములో శ్రీకృష్ణాచార్యులవారిని గౌరవించుటకై సన్మాన సంఘము పూనిక వహించినది మాఘమాసంలో (1961 ఫిబ్రవరి) మహాసభ నేర్పాటు చేయదలచినది. యు. పి. గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహించగలరు.

శ్రీకృష్ణాచార్య గౌరవార్థముగా నొక విశిష్టాభినందన సంపుటమును సంస్కృతాంధ్రులందు ముద్రింపవలెనని సన్మానసంఘము సంకల్పించినది.

శ్రీకృష్ణాచార్యులవారు తొంబది వత్సరముల వయసుగల పెద్దలు. మధ్య సంప్రదాయానుయాయులు, అవధాని శిరోమణులు. న్యాయ వ్యాకరణ వేదాంత సాహిత్య తంత్రవేత్తలు, సంస్కృతాంధ్రకవితలలో లబ్ధ ప్రతిష్ఠులు సంగీతమున, వీణా-వేణు-ఘటమృదంగ-పటహ ప్రభృతి వాద్యములందు, చిత్రకళలో, కథాకథనములో పురాణ వాచనములో, తత్త్వ వ్యాఖ్యానములో, గానగోష్ఠిలో, సభారంజనములో స్వయం సంపాదిత సంపద్విదేకము కల మహానుభావులు. సంస్కృతాభక్తులని, ధర్మప్రతులని సర్వభారత ప్రసిద్ధి కలవారు. జర్మనీ దేశము వారును విశిష్టత నభినందించినారు.

రంజని: (హైదరాబాదునుండి కిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె. 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము కలియుగవైకుంఠం రూపకము, 1 00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి కిలే), 1-30 లలితసంగీతం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం. (మద్రాస్ నుండి కిలే), 9-00 ఆం-వా, 9-15 వార్తావాహిని, (హైదరాబాద్ నుండి కిలే), 9 30 ఢిల్లీ నుండి కిలే, 10 00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి కిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నిజామాబాద్ జిల్లా వార్తలు

బోరిగాంలో విద్యుద్దీపముల ప్రారంభోత్సవము

(మా. వి.)

నిజామాబాద్, డిసెం 26

బోరిగాం (నిజామాబాద్ తాలూకా) గ్రామంలో శ్రీ దిల్ ఖుష్ రాం (కలెక్టర్) చే విద్యుద్దీపములకు 18 వ తేదీని ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ చాటుపల్లి హన్మంతరెడ్డి (జిల్లా పరిషత్తు అధ్యక్షులు) సభకు అధ్యక్షత వహించిరి.

ఈవిద్యుచ్ఛక్తిని తోటల పంపులకు వినియోగించి కావలసినంత నీరుతీసి పంటలు ఎక్కువగా పండించవచ్చునని విజ్ఞప్తి చేసిరి. శ్రీ కె. వి. గంగాధర్ (జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు) పంచాయతీ కమిటీలకు గ్రామ కాంగ్రెస్ సంస్థలకు అన్నదమ్ముల సంబంధము వుండవలయునని చెప్పిరి. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ గంగారెడ్డి వందనం సమర్పించిరి. గ్రామ పాఠశాలకు ఒక బీదరైతు ఒక ఎకరము భూమి దానముచేసి యుండెను అతని పేరు ఈగ రామయ్య. వారిని మొత్తం ప్రముఖులు కొనియాడిరి.

దుబ్బాకలో పాఠశాలకు శంకుస్థాపన

దుబ్బాక (ఆర్మూర్ తాలూకా) గ్రామములో పాఠశాలకు శ్రీ చాటుపల్లి హన్మంతరెడ్డి 19 వ తేదీన శంకుస్థాపన చేసిరి పాఠశాల భవనమునకు ఒక ఎకరము నేల గలదు. మూడు గదులుగల పాఠశాల నిర్మాణమునకు గ్రామము వాండ్లు పూనుకుంటున్నారు. వి. డి. ఓ. శ్రీ సధర్మణరావు (జిల్లా పరిషత్తు ప్రతినిధి) ఉపన్యసించిరి. శ్రీ ఆలా లక్ష్మీకాంతరెడ్డి మెమొరాండము సమర్పించిరి. శ్రీ అలా గంగరెడ్డి వందనం సమర్పించిరి. తదుపరి విందు ఏర్పాటు చేసిరి. దుబ్బాక భారతసేవకసమాజ్ కార్యాలయముపై శ్రీ హన్మంతరెడ్డి జండా ఎగురవేసిరి.

పెద్ద బెంగల్‌లో పాఠశాలకు శంకుస్థాపన

శ్రీ హన్మంతరెడ్డి పెద్ద బెంగల్‌లో కూడా పాఠశాలకు శంకుస్థాపన చేసిరి. శ్రీ రెడ్డి జిల్లా పరిషత్తు తరపు నుండి జరుగబోవు కార్యక్రమము క్లుప్తముగ నుడివిరి. కమ్మరిపల్లి నుండి బషీర్ బాగ్ వరకు మెటల్ రోడ్డుకొరకు 80,00 /- రూపాయలు, కనకపేట నుండి మెండోరా 50,000/- రూపాయలు మంజూరి చేసినామని రామడ్లు ప్రాజక్టు వచ్చే పంచవర్ష ప్రణాళికలో చేర్చినారని నుడివిరి. రెండు సంవత్సరములోల్లో నిర్బంధ విద్య చేయుటకు ప్రభుత్వము సన్నాహాలు జరుపుచున్నదన్నారు.

నిజామాబాద్‌లో పశు ప్రదర్శనము

పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యమున 3, 4 జనవరి తేదీల్లో నిజామాబాద్ కలెక్టర్ కచ్చేరి సమీపమున నున్న క్రికెటు మైదానములో పశుప్రదర్శనము జరుగును. పోటీలలో నెగ్గిన పశువుల యజమానులకు బహుమతులు యివ్వబడును.

గుంటూరులో స్టేడియం నిర్మాణానికి కృషి

జాగర్లమూడి చంద్రమౌళి అధ్యక్షుడుగా కమిటీ ఏర్పాటు

గుంటూరు, డిసెం 26

గుంటూరులో స్టేడియం నిర్మాణం విషయంలో కృషి చేయగలందులకై శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ఎం. ఎల్. ఏ. అధ్యక్షులుగా, శ్రీ నరసింహస్వామి (మునిసిపల్ కమిషనరు) కార్యదర్శిగా ఒక సంఘాన్ని ఏర్పరచటం జరిగింది. ఇందులో శ్రీమంతులు, ఉదారులైన 16 మంది సభ్యులు చేరారు.

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ శివకుమార్ లాల్ గారలు ఇచ్చటికి వచ్చి ఈ ఏర్పాట్లు గావించారు. తత్సందర్భంలో జరిగిన సభలో శ్రీ శివకుమార్ లాల్ మాట్లాడుతూ, గుంటూరువంటి మహానగరములో స్టేడియం నిర్మాణానికి కనీసం మూడు లక్షలయినా అవసరమనీ, దాతలంతా ముందుకువచ్చి విరివిగా విరాళాలివ్వాలనీ అన్నారు. మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, ప్రజల దగ్గర నుంచి ఎంత విరాళంవస్తే, అందులో సగం ప్రభుత్వము ఇస్తుందనీ, ఇప్పటికే గుంటూరులో స్టేడియం నిర్మాణం చాల ఆలస్యమయిందనీ, ఎన్నడో జరుగవలసిన పనిని ఇంకా ఆలస్యంచేయటం మంచిది గాదనీ అన్నారు.

శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి, డాక్టరు సి. రామదాసు, జి. పుల్లారావు, ప్రభృతులు ప్రసంగించారు. శ్రీయుతులు జి. వి. చౌదరి రు. 1001, పొన్నలగడ్డసత్యనారాయణమూర్తి రు. 1500 విరాళాలు ప్రకటించారు. (స్వ. వి.)

క్రిస్టమస్‌నాడు గంటకు ఆర్గురు అమెరికన్ల చావులు

న్యూయార్క్, డిసెం 26

గతరాత్రి క్రిస్టమస్ రద్దీ సందర్భముగా ప్రతి గంటకూ ఆర్గురు చొప్పున అమెరికన్లు చనిపోయారని అంచనా వేయబడింది.

గత క్రిస్టమస్‌లో మూడుదినాల పాటు చనిపోయిన వారి సంఖ్య 494. అంతకన్న యీసారి సంఖ్య ఎక్కువగా ఉంటుందనిఅంచనా వేస్తున్నారు

భారత కాలమానం ప్రకారం ఈవేళ మధ్యాహ్నం: 12-30 లకు చనిపోయిన అమెరికన్ల సంఖ్య 335. మూడు దినాలలో చనిపోయిన వారి రికార్డు సంఖ్య 609. ఇది 1955 లో సంభవించింది. గతరాత్రి అమెరికాలో అగ్నిప్రమాదాలవల్ల 54 మంది, వివిధ రకాల ప్రమాదాలవల్ల 59 మంది చనిపోయారు. అంటే మొత్తం చావులు 448.

కెనడాలో గతరాత్రి రోడ్డుప్రమాదాలవల్ల 26 గురు చనిపోయారు.

ఫ్రాన్స్‌లో క్రిస్టమస్ చావుల సంఖ్య 81.

ప్రపంచమంతటిలోకి పెద్దనగరం మాస్కో?

మాస్కో, డిసెం 26

ఇప్పుడు సోవియట్ రాజధాని మాస్కో నగర వైశాల్యం 267000 హెక్టర్లు (సుమారు 6,67,500 ఎకరాలు). అది యిప్పుడు ప్రపంచమంతటిలోకి పెద్ద నగరమని మాస్కోలో వున్న విదేశ దౌత్య ప్రతినిధుల కోరికపై, మాస్కో నగర సోవియట్ అధ్యక్షుడు నికోలై బోగ్రోవ్నికోవ్ యిటీవల మాస్కో నగర భవిష్యత్తును గురించి ఒక ఉపన్యాసమిస్తూ అన్నారు. ఆయనింకా ఇలాఅన్నారు:

మాస్కోవాసులకు ఇతోధిక సౌకర్యాలు చేకూర్చడం మాస్కో నగర పునరభివృద్ధి ప్రణాళికలకు మూలసూత్రం. ఈ ఏడాది నగరంలో 100,000 లకు పైగా ఫ్లాట్స్ (గృహాలు) నిర్మించబడుతున్నాయి. 65000 మంది జనాభాకు మాస్కో సమీపంలో మరొకఉపనగరం నిర్మించబడుతూంది.

టర్కీలో 50 మంది అరెస్టు

అంకారా, డిసెం 26

రిటైరైన ఇద్దరు టర్కిష్ జనరల్స్‌తోసహా మొత్తం 50 మంది అంకారాలో నిన్న అరెస్టు చేయబడ్డారు. టర్కీలో విప్లవానంతరం రిటైరైన మాజీ సర్వసేనాని జనరల్ టాకిన్ అరిబురన్ కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు.

1960 జూన్ 12 న ఏర్పాటైన శాశ్వతాలిక రాజ్యాంగం స్థానే శాశ్వత రాజ్యాంగాన్ని ఆమోదించే నిమిత్తం జనవరి 6 న టర్కీ అసెంబ్లీ సమావేశం కానున్నది. ఈ రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తున్న వారు అరెస్టుచేయబడినట్లు తెలుపుతున్నారు.

అరెస్టయిన వారిలో పలువురు వార్తా విలేఖరులు, 7 గురు లాయర్లు, టర్కీ పోలీస్ మాజీ అధినేత కూడా ఉన్నారు.

కెనడా విద్యార్థుల ప్రదర్శనలు

ఒట్టావా, డిసెం 26

అణ్వస్త్రాలకు వ్యతిరేకంగాను, కెనడాలోని అమెరికన్ స్థావరాలకు వ్యతిరేకంగాను, ఉదజని బాంబులను తీసుకువెళ్ళే అమెరికా విమానాలు కెనడామీదుగా ఎగురడానికి వ్యతిరేకంగాను నిన్న 17 కెనడా విశ్వవిద్యాలయాలకు చెందిన 4 వందల మంది విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

హృదయకోశ వ్యాధుల చికిత్సకు కొత్తపరికరం

లండన్, డిసెం 26

కొంతమంది రోగులకు ఉన్నట్లుండి గుండెలో నొప్పివస్తుంది. ఊపిరితిత్తుల సంచలనం తగ్గుతుంది. స్పృహతప్పి పడిపోవచ్చు; లేదా మరణమే సంభవించవచ్చు ఇటువంటి రోగుల చికిత్సకు పనికివచ్చే కొత్త విద్యుత్ పరికరాన్ని బర్మింగ్‌హామ్‌లోని జోసఫ్ లూకాస్ లిమిటెడ్ తయారు చేసింది. చాలా తేలికగా ఉంటుంది ఈ పరికరం. రోగికి కొంచెం దూరంలో ట్రాన్సిస్టర్ జనరేటర్ ఒకటిఉంటుంది. దానిలోని తీగె చుట్టనుంచి ఓ తీగెను నయాపైసా అంత విళ్ళతో కలుపుతారు. విళ్ళను రోగి చర్మం కింద గుండెమీద చర్మంలో అమర్చుతారు. విద్యుత్ తరంగాలు ఊపిరితిత్తుల మీదికి ప్రసారమై మందకొడిగాఉన్న సంచలనాన్ని నెమ్మది నెమ్మదిగా త్వరితం చేస్తుంది. ఈ పరికరం సహాయంతో చికిత్సపొందిన చాలా మంది ఇప్పుడు సుఖంగా ఉంటున్నారు.

పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు వారినే గెలిపించండి

మహబూబ్‌నగర్ తాలూకా కార్యకర్తల సభలో ప్రసంగాలు

మహబూబ్‌నగర్, డిసెం 23

మహబూబునగరం తాలూకా కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశము ఈనెల 16 వతేదీన శ్రీ కె. సిద్ధిలింగప్ప (జిల్లా కాంగ్రెసుకమిటీఅధ్యక్షులు) అధ్యక్షతనజరిగినది. ఈ సమావేశమునకు తాలూకా గ్రామాలకాంగ్రెసు కార్యకర్తలేగాక, యూనిటుమెంబర్లు, మండలాధ్యక్షులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు, సమితిఅధ్యక్షులు, జిల్లా పరిషద్ అధ్యక్షులుతదితరముఖ్యకాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొనిరి శ్రీ రాఘవేంద్రరావు (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) నూట్లాడుతూ కాంగ్రెసు సంస్థబలిష్ఠంకావాలంటేపల్లెసీమప్రజలు ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెసుసంస్థ ఆదేశానుసారం కార్యకలాపాలు నడుపుకుంటూ, ప్రజలకు మేలుచేకూరుస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలన్నారు. ప్రస్తుతము జరిగే పాతపంచాయతీ ఎన్నికలలో తాలూకా మొత్తం సభ్యులను కాంగ్రెసువారినే ఎన్నుకోవాలని అయన తెలిపారు.

శ్రీ కొత్త కేశవులు (జడ్ చర్ల సమితి అధ్యక్షులు) మాట్లాడుతూ పంచాయతి ఎన్నికలలో కక్షలు పెట్టుకోకుండ నీతి నిజాయతీ, స్వార్థరహిత తత్వంగల వ్యక్తులను గ్రామ రాజ్య సభ్యులనుగా ప్రజలు ఎన్నుకునేట్లు చేయాలని ఉపన్యసించారు.

అధ్యక్షులవారు కాంగ్రెసు ఆశయాలను కాంగ్రెసు సాధించిన కార్యములను తెలుపుచూ, కాంగ్రెసులో ప్రజలకు అభిమానము లేదని కాదనీ ప్రతిగ్రామంలో ప్రజలు కాంగ్రెసు పట్ల శ్రద్ధాశక్తులు కలిగి ఉన్నారనీ అయితే గ్రామాదులలోయుండే పార్టీ కక్షలకు తావివ్వకుండ కాంగ్రెసుసంస్థను పటిష్ఠం చేస్తూ, ప్రస్తుతం జరిగే పాతపంచాయతీ ఎన్నికలలో నూటికి నూరుపాళ్ళు కాంగ్రెసువారినే కాకుండా కాంగ్రెసు అభిమానులను గెలిపించాలనీ అన్నారు.

అనంతరం కాంగ్రెసు అధ్యక్షుల కృతజ్ఞతతో సమావేశముముగిసినది.

బలవంతం పెండ్లికి కినిసి ఆత్మహత్య

డెహ్రాడూన్, డిసెం 26

రంగాల్వ్వ గ్రామానికి చెందిన దర్శి అనే 14 సంవత్సరాల బాలిక తన ప్రేమికునికి గాక మరొకరికి తనను చిన్న బలవంతం పెండ్లిచేయాలని తలిదండ్రులు ప్రయత్నించడం వలన గత వారం ఆత్మహత్య చేసుకొన్నది. ఆమె మృతదేహం ఒక బావిలో దొరికింది.

కిస్మస్ సందర్భంగా 30 మంది మరణం

మెక్సికోనగరం, డిసెం 26

కిస్మస్ సందర్భంగా నిన్న ఇక్కడ 30 మంది చనిపోవడం 285 గురు గాయపడటం జరిగింది. ఇందులో చాలమంది కత్తులు, తుపాకుల బారికి గురయినారని పోలీసు వార్తల వలన తెలుస్తున్నది.

ఉత్తర ధ్రువప్రాంతంలో రైల్వే

మాస్కో, డిసెం 26

మురమన్‌స్కు పెచెంగా రైలు మార్గములో రాకపోకలు ప్రారంభమయాయి. ఇది ఉత్తరధ్రువ ప్రాంతములో వుంది. దీనివల్ల నికిల్ గనుల సమీపానికి వెళ్ళవచ్చును. అతి తీవ్ర వాతావరణ పరిస్థితిలో నిర్మించబడిన యీ 167 కిలోమీటర్ల పొడవు రైలు మార్గంగుండా నికిల్ రాయి రవాణా అవుతుంది. ఇక్కడొక ఓర్ డ్రెస్సింగు కర్మాగారము వుంది.

ఈరైలు మార్గ నిర్మాణము అతి కష్టమైనది. ఈ మార్గములో 340 వంతెనలున్నాయి. దారిలో అనేక నదులు, సరస్సులు వుండడమువల్ల రైలుదారి అనేక వంకలు తిరిగింది.

కొత్తూరులో యువకుని దుర్మరణం

(మా. వి.)

కొత్తూరు, డిసెం 26

ఆర్మూరుతాలూకాలోని కొత్తూరు గ్రామములో శ్రీ నరేంద్రరెడ్డి స్థానిక చెర్వులో దారు గడ్డిచుట్టుకొని మరణించెను. శ్రీ రెడ్డి మంచి క్రీడాకారుడుగా పేరుగాంచెను. ముఖ్యముగా వాలిబాల్‌లో అరితేరిన వాడుగాన నిజామాబాదు జిల్లా క్రీడాకారులలో సంచలనము కలిగినదని తెలుస్తున్నది.

భూమి పైభాగములో పగులు

మాస్కో, డిసెం 26

పశ్చిమ సైబీరియాలోని ఆల్టాయ్ పర్వతాలలో భూమిపై భాగములో ఏర్పడిన ఒక పెద్దపగులును కజఖ్ స్తాన్ భూగర్భ శాస్త్రజ్ఞులు పరిశోధిస్తున్నారు. ఈపగులు సుమారు 80 కోట్ల సంవత్సరాల క్రితము ఏర్పడిందని నిర్ధారణ అయింది. ఆల్టాయ్ ప్రాంతం దక్షిణాన ప్రారంభమై తూర్పుకజఖ్ స్తాన్ ద్వారా వాయవ్య దిశలోనికి వ్యాపించి వుంటుంది. కొన్నిప్రదేశాలలో యీ పగులు 25 మైళ్ళవరకూ వెడల్పున్నది ఈ పగులులో అనేక ఖనిజ సంపదలున్నాయి. కొన్నిసంపదలను వెలికి తీయడము జరిగింది ఇంకా అనేక ఖనిజ సంపదలున్నాయని భూగర్భ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు కాలేజి విద్య

కేంద్రంచే రు. 3.66 కోట్ల ఖర్చు

న్యూఢిల్లీ, డిసెం 26

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకుల పిల్లలకు కాలేజి విద్యా సౌకర్యాలు కల్పించే నిమిత్తం తూర్పు మండలములో కేంద్ర ప్రభుత్వము రు. 3 66 కోట్లు మంజూరు చేసినట్లు తెలుపబడింది. ఇప్పుడిశాఖ పునరావాసమంత్రిత్వమునుండి విద్యామంత్రిత్వశాఖకు బదిలీ చేయబడింది.

మంజూరైన రు. 3.66 కోట్లలోను 60 శాతము కళాశాలల నిర్మాణానికి ఇతర విస్తరణ సౌకర్యాలు కల్పించడానికి వినియోగింపబడ్డాయి. మిగిలిన ధనం స్టయిపెండ్లుగా ఖర్చు చేయబడింది.

గత ఏడిసంవత్సరాలుగా యీమంజూరీనుండి 5 వేల మంది విద్యార్థులు లాభము పొందుతూ వచ్చారు.



మెసర్స్ కల్వమార్యనారాయణ

మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు

ఫోన్ నెం. 3412

హైదరాబాద్, డిసెంబర్ 26

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	48-00	52-00
గర్కలు	40-00	42-00
పాలకుర్లు	47-00	50-00
24 సంబర్లు	63-50	66 (0
బంగారుతీగెలు	60-50	65-20
గుజ్జలు	49 00	52 00
గొట్టెబియ్యం	38-50	42-00
కుసుమబియ్యం	57-50	58-50
దొడ్డిబియ్యం	45-00	47-50
సెంబర్లు	49-00	53-00
సాంబర్లు	6 -50	64-50
కొత్తసాంబర్లు	52-00	54-00
నూకలు	80-00	41-90
వరంగల్ సాం. పా.	72-00	73-00
బన్సిగోధుమలు	52-00	60-00
కుస్మలు	58 05	59-84
కందులు పెద్దవి	43-00	47-00
కందులు చిన్నవి	41-00	44-00
మినుములు	42-00	50-50
సెనగలు	42-00	48-(0
తెల్లం కొ॥	35-00	45-00
పెసర్లు కొ.	42-00	43-00
తెల్లజొన్నలు	40-00	47-00
ఎర్ర జొన్నలు	31-00	35-00
మిరపకాయలు	120-00	175-00
పసుపు	103 00	109-00
ఉల్లిగడ్డ కొ॥	20-00	29-00
చింతపండు కొ॥	45-00	88-00
నల్ల వులువలు	35-00	35-30
తెల్లనువ్వులు	125-00	142-00
నల్లలు	37-00	39 .00
పెద్ద కందిపప్పు	61 62	66-93
చిన్న కందిపప్పు	53-57	58-05
శెనగపప్పు	55 00	56 26
పెసరపప్పు	60-73	62-52
మినుపప్పు	63-52	68-41
ఆముదాలు	59-84	61-62
ఇంకపిండి	41-08	42-87
ఇలాతిదాన చి॥ 1 కి	78 00	80-50
యెర్రనువ్వులు	12 -00	125-00
యెర్ర జొన్నర్లు	49-00	51-00
అల్లం	50-00	55-00
యెల్లిగడ్డ	85-00	50-00
పల్కునూనె		200-00
ధనియాలు	70.00	85-00
పల్లికాయలు	63-00	68-00
శర్కరతిగోధుమలు	68-00	71 00
లంకపప్పులు	39-00	40-00
యెర్రగోధుమలు	42-00	46 00
పత్తిగింజలు	34-88	35-72
శర్కరీలు	68-00	60-00
లంకపప్పు	37-50	38-40

ఈక్రారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంపచ్చును; తెప్పించుకో వచ్చును.



అంటార్కిటాలోని మొదటి అణు విద్యుచ్ఛక్తి యంత్రాగార సమూహం

భారతదేశములోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్తుబంకర్ సతీ సమేతముగా యిటీవల సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించినప్పుడు శ్రీమతి సరళాదేవి స్వాగత మిచ్చారు.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి

జనవరి 1 న నగరానికి రాక

హైదరాబాదు, డిసెం 26

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రేపు జనవరి 1 వ తేదీన నగరానికి వస్తారు. ఆదేసమయంలో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి సమావేశానికి హాజరవుతారు. అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనానికి అదే రోజున ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్రంలోని వాణిజ్య పరిశ్రమల మంత్రి నగరంలోని పారిశ్రామిక ప్రతినిధులను కలుసుకోవడంఇదే ప్రథమ పర్యాయం.

ఈ ప్రతినిధుల వర్గం శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో రాష్ట్రములో ప్రైవేటు రంగంలో కాని, ప్రభుత్వ రంగములో కాని ఏయే పరిశ్రమలను నెలకొల్పుటకు వీలుగావుంటుందో చర్చిస్తారు.

నేటి రాత్రి

ఎస్. పి. పిక్చర్స్:

జారీ నోట్

తా: దేవానంద్, మధుబాల, హెలెన్, మదన్‌పురి, బిపిన్‌గుప్త, ఓంప్రకాష్.

దిల్‌షాన్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

దీపక్ మినర్వా

హైదరాబాద్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-15 మరియు 9 30.

మరియు రమేష్ - నిజామాబాద్

—రూపం పిక్చర్స్ విడుదల.

(Trupix)

6 వ వారము

మంజీరా ఫిలిమ్స్:

చివరకు మిగిలేది

తెలుగు

సెన్సార్

హైదరాబాదు

ఆటలు: 6-00 9-30.

—విజయ విడుదల

(Trupix)

4 వ సంయుక్త వారము

అంజలీ పిక్చర్సు

రుణానుబంధం

రుణానుబంధం

రుణానుబంధం

రుణానుబంధం

రుణానుబంధం

రుణానుబంధం

కమల్ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 6-0, 9-30.

మరియు మార్కండేయ-వరంగల్

మోహన్ - నిజామాబాద్

—ఈస్టుఇండియా విడుదల

Trupix.

నేటి నుండి,

29 గురువారము వరకు ప్రతిరోజు

సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ

సంసారం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, ఎస్. టి. రామారావు, రేలంగి, లక్ష్మీరాజ్యం, సూర్యకాంతం

కమల్ టాకీస్

చార్‌మినార్

(Nima)

6 వ సంయుక్త వారము

ఈగల్ ఫిలిమ్స్

సింగపూర్

తా: సమ్మిరపూర్, పద్మిని, మెరియామన్నన్, ఎన్ ఎన్ సింగ్.

రాయల్ కృష్ణా

హైదరాబాదు హైదరాబాదు

నేడు 3 ఆటలు: 3 30, 6-30, 9 3

అలంకార్ - సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-30, 9-30.

ఉచిత ప్రయాణ

లండన్, డిసెం 23
దుర్గాపూర్ ఉక్కుకర్మాగారంలో ఉద్యోగాల నిర్వహణకు స్టాఫ్ సెలెక్షన్ లోని కాండ్ ఓక్ స్టీల్ వర్క్స్ లిమిటెడ్‌లో ముగ్గురు భారతీయులు శిక్షణ పొందుతున్నారు. వారి పేర్లు శ్రీ జె. వి. ఘోష్ (పశ్చిమ బెంగాల్) శ్రీ వి. యం. గార్గు. యల్. ఆర్. ఆరోరా (న్యూఢిల్లీ.)

అమ్మకమునకు

టోలిచౌక్ వద్ద, దేశ్ పేట పూరన్ బాగ్‌లో వ్యవసాయమునకు పనికివచ్చు 17 ఎకరముల భూమి మరియు పక్కా ఇల్లు అమ్మకమునకు సిద్ధముగా నున్నది. దీనిలో, చింత, అనార్, జామ, సీతాఫలము మున్నగు తోటలు గలవు సంవత్సరానికి రు. 1000/- ఆదాయం వచ్చునట్టి దానిని వెంటనే స్వాధీనము చేయబడును వ్యవసాయము చేయించుటకోసే వారికి సంవత్సరమునకు 5, లేక 6, వేల రూపాయిల వరకు ఆదాయం వచ్చును.

సంప్రదించండి:
మహమ్మద్, మహబూబ్
ఇంటి నెం. 134,
హుమాయూన్‌నగర్,
సరోజినీదేవి దవాఖాన వద్ద,
హైదరాబాద్,
(B. A. P.)

రాజపురం గ్రామంలో యువజన కాంగ్రెసు ఏర్పాటు

రాజపురం, డిసెం 26
రాజపురం గ్రామం (మహబూబు నగరం తాలూకాలో శ్రీ పి. యాద్ రెడ్డి అధ్యక్షతనగ్రామయువజనులసమావేశముజరిగి ఈదిగువ వారితో యువజనకాంగ్రెసుఏర్పాటుచేయబడినది:
శ్రీ యాద్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి), శ్రీయం. రాములు(జాయింట్ కార్యదర్శి). సభ్యులు: పి. రాములు, రహమాన్ బేగ్, వేణునాథం, రామచంద్రయ్యగౌడు, డి బాలయ్య, డి. సాయన్న.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు మరియు కుంట్ల నరేందర్‌కు తెలియజేయునది, నీవు నన్ను మోసముచేసి కొంత ఆస్తి తీసికొని వెళ్ళిపోయివున్నావు. కాబట్టి ఇకముందు నీకు నాతోగాని నా ఆస్తితోగాని యెట్టిహక్కు వుండదు మరియు నీవుచేయు బాకీలకు గాని మోసపు వ్యవహారములకు గాని నాకు ఏవిధమైన సంబంధము, బాధ్యతవుండదు.

ఇట్లు
కుంట్ల అంజయ్య
వల్ద్ కిష్టమ్మ
గ్రామం అచ్చంపేట,
తా॥ మెదక్ (జిల్లా)

లేఖావళి

బొగ్గుర వాణా వ్యాగెన్లు

ఆర్యా!
సింగరేణి కాలరీస్ నుండి బొగ్గు దిగుమతి కావటానికి తగిన వ్యాగన్లు రైల్వేవారు సప్లయి చేయటం లేదు. కాలరీస్ వారు బొగ్గును సప్లయి చేయటానికి సిద్ధంగా ఉన్నా, రైల్వేవారు వ్యాగన్లు ఇవ్వనందు వలన ఇక్కడి వ్యాపారస్తులు బెబ్బ తింటున్నారు. అంతేగాక, ఇది పొగాకు సీజను పొగాకు బ్యారనుల వారికి బొగ్గుఅవసరం. ఇలాంటి సమయంలో బొగ్గు సరిగా అందకపోతే చాలా నష్టం గలుగుతుంది. గాన రైల్వేవారు ఈ పరిస్థితులన్నీ గుర్తించి, సరిపోయినన్ని వ్యాగనులను త్వరగా సింగరేణి బొగ్గు కాలరీస్ వారికి సప్లయిచేయ మనవి.

ఇట్లు
టి. కోటేశ్వరరావు
6వ మండల కాంగ్రెసు కమిటీ
కార్యదర్శి
గుంటూరు | 24 12-60

...—

జనగామ హోటల్ వర్కర్ల సమావేశము

జనగామ, డిసెం 26
శ్రీ ఎం. సాళ్వపతి అధ్యక్షతన స్థానిక హోటల్ కార్మికుల సమావేశము జరిగి యూనియన్ స్థాపించుకొని జిల్లాశాఖగా ఏర్పడిరి. ఈక్రింది కార్యవర్గము ఎన్నికైనది:
గౌరవ అధ్యక్షులు: బుక్క రంగయ్య. అధ్యక్షులు:గందే వీరయ్య, కార్యదర్శి: సి. సత్తయ్య, ఆర్గనైజరు వి. సత్తయ్య, కోశాధిపతి: సిద్దయ్య, సభ్యులు:అరుణాచలం, కె ఎస్. కృష్ణ, వెంకటయ్య.
జిల్లా సభ్యులుగా: చెన్నప్పగారు ఎన్నికైనారు.

సదవకాశము

పాయనాత్‌గంజ్ లోని గ్యాస్ బాగ్, రాజా ధన్‌రాజ్‌గిరిగారి బంగ్లా ప్రక్కన సుమారు 35000, చ. గజముల స్థలమును, ప్లాట్లరీలకు పనికివచ్చునట్టిది అమ్మకమునకు సిద్ధముగా నున్నది.
కొనదలచినవారు పూర్తి వివరములకు శ్రీ గౌరీశంకర్, బేగంబజారు లోని రాజాసర్వంగ్ గిర్జీ మఠము ప్రక్కన, హైదరాబాద్.

ఇట్లు
అనంతరావు తరఫున.
(B. A. P.)

రాకపోకలు

ఉపముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, డిసెంబరు 30వ తేదీ ఉదయం 7 గంటలకు బయలుదేరి జనగామ వెళ్ళి అచ్చటనుంచి వరంగల్ కు, ఆలేరుకు, మహబూబ్ పేటకు వెళ్ళి జనవరి 2వ తేదీ ఉదయం 9-30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.
పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు జనవరి 1వ తేదీ సాయంత్రం 6-45 గంటలకు బయలుదేరి బొంబాయి వెళ్ళి అచ్చటి నుంచి భావనగర్ వెడతారు. జనవరి 9వ తేదీ ఉదయం 7-52 గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు.
ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, జనవరి 12వ తేదీ సాయంత్రం 5-15 గంటలకుబయలుదేరి విమానంలో ఢిల్లీ వెడతారు. అక్కడ జాతీయాభివృద్ధి మండలి సమావేశములో పాల్గొని జనవరి 15వ తేదీ ఉదయం 9-25 గంటలకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు. ...—

రాష్ట్రంలో అంటువ్యాధులు

క్రితంనెల పరిస్థితి సమీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 26
1960 నవంబరులో శ్రీకాకుళం, పశ్చిమ గోదావరిజిల్లాలలో చెదురు నాటుగా కలరావ్యాధి సోకినట్లు తెలియవచ్చింది. ఈనెలలో రాష్ట్రం మొత్తంలో 57మందికియీ వ్యాధివచ్చి 39మంది చనిపోయారు. అంతకుక్రితం నెలలో,77మందికియీ వ్యాధి తగలడం వారిలో 33మందిచనిపోవడం సంభవించింది.
వ్యాధి ప్రబలిన ప్రదేశాలలోను, ఆపరిసర ప్రాంతాలలోను మంచి నీటి బావులన్నింటినీ మందుజల్లికుళ్రం చేయటం, అందరికీ కలరా నిరోధక టీకాలు వేయడంవంటి వ్యాధినిర్మూలన చర్యలన్నీ గైకొనబడినవి. వ్యాధి సోకిన ప్రదేశాలలోనైతేనేమి, ఆపరిసర ప్రాంతాలలోనైతేనేమి మొత్తం 9,817 మందికి కలరా నిరోధకటీకాలు వేయబడినవి.
శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా,గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, వరంగల్ జిల్లాలలోనూ, హైదరాబాదు నగరంలోను చెదురుమదురుగా మశూచి సోకినట్లు తెలుస్తున్నది. రాష్ట్రం మొత్తంలో ఈ మాసంలో 189 మందికి యీవ్యాధి సోకగా 43 మంది మరణించారు. అంతకు ముందు నెలలో 116 మందికి యీవ్యాధి సోకడము వారిలో 29 మంది మరణించడం జరిగింది. ఈవ్యాధి సోకిన ప్రాంతాలలోనూ, ఆపరిసర ప్రాంతాలలోను 7671 ప్రాథమిక టీకాలతోసహా మొత్తం 92,065 మందికి టీకాలు వేసినారు.
ఈనెలలో రాష్ట్రంలో ఎచ్చటా ప్లేగురాలేదు. ఐనప్పటికీ యీవ్యాధి వచ్చే అవకాశంవున్న ప్రాంతాలలో వ్యాధి నిరోధక చర్యలు తీసికొనబడినవి.
ఈమాసంలో హైదరాబాద్‌లోని జ్వరఆసుపత్రిలో 39మంది డిప్తీరియా రోగులు చికిత్సకు చేర్చబడ్డారు. వారిలో ఒకరు యీనెలలో మరణించారు.
ఈనెలలో 48మంది వెంటరిక్ జ్వర రోగులు పై ఆసుపత్రిలో చికిత్సకు చేర్చబడ్డారు.
ఇదేఆసుపత్రిలో, 6గురుపోలియో మైలిటిస్ రోగులుకూడాచేర్చబడ్డారు.

— —

సాంస్కృతిక స్కాలర్‌షిప్పులు

సితార్ వాద్యంలో
హైదరాబాద్ వాస్తవ్యుడు
శ్రీ హసన్ కు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23
సాంస్కృతిక స్కాలర్‌షిప్పుల పథకంక్రింద భారత ప్రభుత్వం 1960-61వ సంవత్సరంలో భారత దేశంలో సంగీత, నృత్య, నాటక, లలితకళలలో తర్ఫీదుపొందేందుకు 23మందియువతీయువకులకుస్కాలర్‌షిప్పులిచ్చిందని కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.
మద్రాసుకుచెందిన కుమారి ఎన్. కళకు భరతనాట్యంలోనూ, హైదరాబాద్‌కు చెందిన శ్రీ మహమ్మద్ జియాల్ హసన్‌కు సితార్ వాద్యం (హిందూస్థానీ సంగీతం లోనూ) కోయంబత్తూర్‌కు చెందిన కుమారి ఎస్. రాజ్యలక్ష్మికి,మద్రాసుకుచెందిన కుమారి ఎమ్. బి. సింగమ్మకు కర్నాటకగాన సంగీతంలోనూ, మద్రాస్‌కు చెందిన శ్రీ ఎస్ శంకరన్‌కు మృదంగ (కర్నాటకసంగీతం) వాద్యంలోనూ కన్యాకుమారిజిల్లాకు చెందిన కుమారి ఎస్. మీనాక్షికి వీణావాద్యంలోనూ తర్ఫీదుపొందేందుకు స్కాలర్‌షిప్పు లిచ్చారు.
ఈ స్కాలర్‌షిప్పు పొందినవారికి నెలకు 250 రూపాల వేతనమిస్తారు.


పటన్ చెర్వులోని కోళ్ళ పెంపకం కేంద్రంలోని ఒక దృశ్యం.

రాష్ట్ర వార్తలు

మహబూబ్ నగరం

మహబూబ్‌నగరంలో జరిగిన సంగీత, నాటక డివిజనల్ పోటీలలో 6 జట్లు పాల్గొన్నవి మిడిల్-కంహైస్కూలునుండి వచ్చినజట్టు ఉత్తమమయినదిగాఎన్నుకోబడింది. ఆజట్టును జిల్లాస్థాయి సంగీత నాటక పోటీలకు సిఫార్సు చేశారు.
నాటక పోటీలు ఆరు గంటలపాటు జరిగినవి. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకూడ ఒక మంచి నాటకాన్ని ప్రదర్శించినది.
ఇక్కడ ఏర్పాటుచేయబడినప్రదర్శనాన్ని 20,000 మందికి పైగా తిలకించారు. చేతి వృత్తుల వారోత్సవ సందర్భంగా జరిగిన యీ ప్రదర్శనాన్ని కలెక్టర్ సయద్ ఖాజా మహబూబ్ హుసేన్ ప్రారంభించారు.

దేవరకొండ

దేవరకొండ పంచాయతీ సమితి ప్రత్యేక సమావేశంలో జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రసంగిస్తూ నిరుద్యోగ నిర్మూలనకు సమితి ముఖ్యముగాకృషి చేయాలన్నారు. పనిలేని సమయంలో వ్యవసాయదారులకు పనికల్పించేబాధ్యత సమితిదన్నారు. సహకార పాల శేఖరాన్ని దేవరకొండలో ప్రారంభించాలని ఆయన సూచించారు. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ కూడ మాట్లాడారు.

కరీంనగరం

కరీంనగర్ జిల్లా అటల్ పోటీలను ఆంధ్రప్ర[illegible] క్రీడాభండలి జరిపించింది. [illegible]క్టర్ జ్ఞానమణి శ్రీమతి బైగ్ గె[illegible]ందినవారికి బహుమతులు పంచారు. సుమారు రు. 8000 విలువయిన [illegible]మతులివ్వబడినవి.
కలెక్టర్ తన అధ్యక్షోపన్యాసంలో యీ క్రీడల్ని ఏర్పాటు చేసిన వారిని అభినందించారు.
జిల్లా పరిషత్తు [illegible]కార్యదర్శి శ్రీ తేజ్ నారాయణ [illegible]సమర్పణము గావించా[illegible]

మంచిర్యాల

మంచిర్యాల సిమెంట్ వర్క్సు పని వారల సంఘ సర్వసభ్య సమావేశము డిసెంబర్ 23వ తేదీన జరిగినది. 1959 - 60 సంవత్సరానికి కార్మికులందరికీ మూడు నెలల జీతాన్ని బోనసుగా చెల్లించాలని మేనేజిమెంట్‌ను కోరుతూ ఒక తీర్మానం చేయబడింది. తొలగించబడిన ఉద్యోగులందరినీ వెంటనే తిరిగి తీసుకోవాలని కూడ కోరబడింది.
శ్రీ అమీరుద్దీన్ అధ్యక్షతవహించిన యీ సమావేశంలో శ్రీ ఎ. రఘురాములు తదితరులు ప్రసంగించారు. మేనేజిమెంట్ కార్మిక వ్యతిరేక విధానాల్ని వారు విమర్శించారు.

...—

లలిత కళాసమితి పంచమ వార్షికోత్సవము

పామర్రు, డిసెం 26
ఇటీవల లలిత కళాసమితి పంచమ వార్షికోత్సవం సమితి అధ్యక్షుడు శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు అధ్యక్షతను స్థానిక జిల్లాపరిషత్ హైస్కూలులో జరిగింది.
నటశేఖర శ్రీ డి. వి. సుబ్బారావు డాక్టర్ శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య దివంగతులయినందులకును శ్రీ కాజ వెంకట్రామయ్యకు సతీవియోగము గలిగినందులకును కవి సార్వభౌమ శ్రీశ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రికి జామాతృవియోగము గలిగినందులకును చింతిల్లుచు సానుభూతి తీర్మానమును గావించారు.
గత సంవత్సరం జరిగిననాటికల పోటీల సందర్భమున వెండి కప్పులను విరాళముగా నొసంగి తోడ్పడినఉదార హృదయుల నభినందించుచు తీర్మానించారు.
శ్రీయుతులు మిక్కిలినేని సుబ్బారావు, చావలి వెంకటేశ్వర్లు, ఘడియారం సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

అన్ని హోటల్స్‌లోను పాపు ఆక్టును వెంటనే అమలు చేయించవలసినదని పాపు ఇన్స్‌పెక్టరును కోరుచు తీర్మానించబడినది.

నగర వార్తలు

సన్మిత్రనాట్య కళాసమితి

హైదరాబాద్‌లోని సన్మిత్ర నాట్య కళాసమితివారు గ్వాలియర్‌లోజరుగనున్న అఖిలభారతడ్రామా, డ్యాన్స్, మ్యూజిక్ పోటీలలో పాల్గొడానికై ఆహ్వానింపబడ్డారు. శ్రీ జానకీరామ్ దీపక్ దర్శకత్వాన తయారైన "అంగుళీ మాలుడు" అను నాటకాన్ని వీరు ప్రదర్శిస్తారు. ఈ బృందమువారు డిసెంబర్ 27 నబయలుదేరి వెళుతున్నారు. జట్టుకు డా॥ రంగస్వామి మేనేజరుగా ఉంటారు.

అమెరికాలో ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల పర్యటన

ఆంధ్ర ప్రదేశ్ జాతీయ ఉత్పత్తి సమితివారు అమెరికా సాంకేతిక సమితిశరవున అమెరికాలోపర్యటించగలందులకు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు (విశాలాంధ్ర సంపాదకులు) శ్రీ కె. ఆర్. విష్ణు (దక్కన్ క్రానికల్ భాగస్వామి)లను ఎన్నుకొన్నారు.

కన్నెపల్లిలో ఆహారమంత్రి శ్రీరామచంద్రారెడ్డికి స్వాగతం

కన్నెపల్లి, డిసెంబరు 26
రాష్ట్ర ఆహార శాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి దవాఖానా నుండి మెట్టుపల్లి ద్వారా కన్నెపల్లికి 19వ తేదీ రాత్రి వచ్చారు. వారి వెంట శ్రీ మాధవరెడ్డి, (మాజీ ఎం. పి) శ్రీ పి. నర్సారెడ్డి (ఆదిలాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు) శ్రీ గోపిడి గంగారెడ్డి (ఎం. ఎల్. ఏ) శ్రీ కె. రాజమల్లు (ఎం. ఎల్. ఏ) చెల్లంపల్లి వాస్తవ్యులగు శ్రీ పాపిరెడ్డి, శ్రీ సాహబలి సిర్పూర్ వాస్తవ్యులగు శ్రీ ఐ. మనోహర్ రావు మొదలగు కాంగ్రెసుకార్యకర్తలు అధికార అనధికార ప్రముఖులు కూడా వచ్చారు. కన్నెపల్లి చుట్టుపట్ల పది గ్రామాలవారు వారికి స్వాగతము ఇచ్చారు.
కన్నెపెల్లి గ్రామ ప్రముఖులు శ్రీయుతులు నల్లగొండ రాధాకృష్ణయ్య, గంగా వెంకటయ్య, గంగా దశరథ రామయ్య ధన్‌రాజ్‌సేటు, మల్లప్ప రాజయ్య గంగాధర్ రావుగారు మొదలగువారు మంత్రికి పరిచయం చేయబడ్డారు తర్వాత మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశము ప్రారంభమైనది. శ్రీ మాధవరెడ్డి శ్రీ గంగారెడ్డి, శ్రీ కె. రాజమల్లు కాంగ్రెసు తత్వమును గురించి సంక్షిప్తంగా చిరి. అనంతరం కన్నెపల్లి గ్రామ సర్పంచ్, గంగా బాలాజీ సిర్పూర్ తాలూకాలోని నాన్‌క్లాక్ పర్యావరిస్థితులు, కన్నెపెల్లి పంచాయతీ సాధించిన అభ్యుదయము, మొత్తం ప్రజల కష్టసుఖాలు మంత్రికి నివేదించుకొన్నారు. ఆరాత్రే శ్రీరామచంద్రారెడ్డి బెల్లంపల్లికి ప్రయాణమైవెళ్ళారు
నగరమంతా యీ సందర్భాన కోలాహలమానంగా అలంకరించుటలో సర్పంచ్‌కు తోడ్పడిన ముఖ్యులు జి. కిషన్ రావు (ఉప సర్పంచ్), జి. రాజేశ్వర్ రావు (టీచర్) యన్. పురుషోత్తంరావు, సువర్ణం, లింగయ్య ఆర్. రాంచెందర్ రావు, గోమాసు సోమడు మున్నగువారు.

...—

మహబూబ్ నగర్‌లో సరసధర దుకాణాలు

మహబూబ్‌నగర్, డిసెం 26
మహబూబ్‌నగర్‌లో 35 చౌకధరల దుకాణాలు పనిచేస్తున్నాయి. ఈ జిల్లాకు అలాట్ చేయబడిన నెలసరి గోధుమకోటా 157 టన్నులు, పంచదార కోటా 1600 బస్తాలు, తాలూకాలకు పంచబడుతున్నవి.

...—

హైదరాబాదు, పురానాపూల్ సమీపములోనున్న తియ్యర్ గూడెం, శ్రీ రంగనాథస్వామి సన్నిధిలో శార్వరినామ సం॥ పుష్య శు॥ ఏకాదశి బుధవారము (28-12-1960) రోజున ఉదయము 6 గంటలకు వైకుంఠ ద్వార దర్శన మహోత్సవము అతివైభవముగా జరుగును

క్రిస్మస్ కానుకలుగా భారతీయ హస్తకళా వస్తువులు

న్యూయార్కు, డిసెంబర్ 26
ఈసంవత్సరం అమెరికన్‌లు క్రిస్మస్ బహుమానాలు ఇచ్చుకోటానికి ఆసియా హస్తకళా వస్తువులపై మోజు చూపటంతో వీటికి అక్కడ గిరాకీ పెరిగింది.
రకరకాల హస్తకళా వస్తువులు అపరిమితంగా అమెరికన్ అంగళ్లను అలంకరించినట్లు తెలియవచ్చింది. తళతళ మెరిసే పట్టువస్త్రాలు, చేతిపని వస్తువులు-విలువైన రాళ్లు దంతపు చెక్కడం వేసిన ఇత్తడివస్తువులపై అమెరికన్లు బాగా మోజు చూపుతున్నారు.


అమెరికా విడుదల చేసిన ఒక రాకెట్ ఇంజన్‌ను యీఫొటోలో చూడవచ్చు.

69మంది ప్రభుత్వోద్యోగులపై దర్యాప్తులు

అవినీతి నివారణకు ప్రత్యేక పోలీసుశాఖ కృషి

న్యూఢిల్లీ, డిసెం 26
1960 నవంబరులో ప్రత్యేక పోలీసుశాఖ పెట్టిన కేసుల ఫలితంగా, 69 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగ దర్యాప్తులు జరుగుతున్నాయి. వారిలో ఏడుగురు గెజిటెడ్ ఆఫీసర్లు. గెజిటెడ్ ఆఫీసర్లలో కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖకు చెందినవారు ఇద్దరూ, ఒక కమిషన్డ్ ఉద్యోగి, రక్షణ మంత్రిత్వశాఖ, వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ, గనులూ, ఇంధన మంత్రిత్వశాఖలకు చెందినవారు తలా ఒకరూ వున్నారు. లంచం పడుతూ వుండగా నలుగురు రైల్వే ఉద్యోగులను పట్టుకున్నారు.
సమీక్షా కాలంలో ఒక గెజిటెడ్ ఆఫీసరుతోసహా, పదిమంది ప్రభుత్వోద్యోగులకూ, మరో అయిదుమంది ఇతరులకూ 21 నెలల వరకూ జైలు శిక్ష, మొత్తం రు. 34750 జరిమానా విధించారు.
ఉదాహరణకు, ఒక కెప్టెన్‌కూ, స్టేషనరీ డిపోలో సివిలియన్ అక్కౌంటెంటుగా పనిచేస్తున్న పి. జి. ఎస్. మీనన్‌కూ ఒక కేసులో ఒక సంవత్సరం కఠినశిక్ష, రు. 200 ల జరిమానా, మరో కేసులో తొమ్మిదినెలల కఠినశిక్ష విధించారు. సొమ్ము చెల్లించిట్లు, దొంగరసీదులు చూపి వారిద్దరూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగ పరిచారు.
మరో కేసులో, ఒకరైల్వే ఉద్యోగి [illegible] వద్ద లంచంతీసుకుని అతనికి జబ్బుగా వున్నట్లు సర్టిఫికేటు ఇచ్చినందుకు ఆగ్నేయరైల్వేలో అసిస్టెంట్ సర్జనుగా పనిచేస్తున్న డా॥ పి.సి. దాస్‌కు ఒకసంవత్సరం కఠినశిక్ష, రు. 50 జరిమానా విధించారు. లంచంతీసుకోవడం, దుర్నీతి, మోసం, నమ్మకద్రోహం—యీనేరాలకు 17 మంది ప్రభుత్వోద్యోగులపై దర్యాప్తులు పూర్తిచేసి నేరారోపణ చేశారు.
ముగ్గురు గెజిటెడ్ ఆఫీసర్లతోసహా 41మందిప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వ శాఖలద్వారా శిక్ష విధించారు. ప్రభుత్వశాఖలచర్యఫలితంగా, సంతృప్తిలేని ఉద్యోగులవద్దనుంచి 8884రు.లు రాబట్టవలసినదని ఉత్తర్వులు జారీ అయ్యాయి.
పదకొండుమంది ప్రభుత్వోద్యోగులను డిస్మిస్‌చేశారు, లేదా ఉద్యోగంలోంచి తొలగించారు లేదా నిర్బంధంగా ఉద్యోగవిరమణ చేయించారు. అయిదుగురి హోదాను లేదా జీతం తగ్గించారు. మరో 25 మందిని ఇతర విధాలుగా శిక్షించారు.
అసిస్టెంట్ గేరిసని ఇంజనీరు (ఎమ్.ఇ.ఎస్.)నుడిస్మిస్‌చేశారు. అతని ఆస్థులకూ, తెలిసిన ఆదాయానికీ విపరీత వ్యత్యాసమున్నందున యీచర్య తీసుకోబడింది.
సరుకురవాణా చేసేందుకు లంచం పుచ్చుకున్నందుకుగాను ఒక అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్‌ను ఉద్యోగంలోంచి తొలగించారు. ఒకస్టేషను మాస్టరుచే నిర్బంధంగా ఉద్యోగవిరమణ చేయించారు.

— —

(మొదటి పేజి తరువాయి)

పరస్పర సహకార ప్రాతిపదికపై రూపొందించ బడిన ఆ ప్రణాళిక ఆ ప్రాంతంలో సమగ్రపద్ధతిలో అభివృద్ధి కార్యక్రమాలాపాలను పోత్సహించింది.
పెట్టుబడి సహాయం, సాంకేతిక సహకారాల విషయంలో యీ పథకం ప్రత్యక్షసహాయాన్ని అందిస్తున్నది. కేంద్ర సంస్థలేక కార్యదర్శికాలయం జోక్యం లేకుండానే ప్రణాళికలో సభ్యత్వంగల దేశాలు ప్రభుత్వాలు పరస్పరం సంప్రతించుకుని సహాయం చేసుకుంటున్నాయి.
ప్రణాళిక అమలులోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయం, వైద్యశాస్త్రం, ప్రజారోగ్యం, సాంఘిక సంక్షేమం మత పరిశ్రమల సహకార వ్యవహారాలు సమాజ వికాస కార్యక్రమం, పరిశ్రమలు అటవీసంపద, పాలకవ్యవహారాలు, రవాణా, కమ్యూనికేషను, జర్నలిజంలో 15,000 మందిప్రత్యేక శిక్షణకు పంపబడ్డారు.
సుమారు 1700 మంది ప్రవీణులు అయాదేశాలలో శిక్షణ ఇవ్వడానికి పంపబడ్డారు.
ఆ ప్రాంతములోని అనేకదేశాలు ఇప్పుడు ప్రత్యక్ష, సాంకేతిక విజ్ఞానాలలో ఉన్నతస్థాయి శిక్షణసౌకర్యాలు కల్పించాయి. పరస్పరం శిక్షణ సౌకర్యాలను వినియోగించుకుంటున్నారు.
ఈప్రణాళికక్రిందగలశిక్షణ కేంద్రాలలో దాదాపు 2శాతం ప్రాంతంలోనే నెలకొల్పబడ్డాయి.
భారతదేశం 10వ్ల శాలంలోనూ 1279 శిక్షణ కేంద్రాలను సమకూర్చి ఆప్రణాళికక్రింద గల శిక్షణ కేం[illegible] [illegible]ణులను సమ[illegible] ప్రణాళిక సలహా [illegible] సహకారి సమా[illegible] [illegible]ళికాభ్యుదయాన్ని సమీక్షిం[illegible] అందులోసభ్యత్వంగల దేశాల మంత్రులు(సీనియర్ ఉద్యోగులూ) ప్రతినిధులుగాసమావేశానికి హాజరవుతారు.
1959 నవంబరులో జకర్తాలో (ఇండోనీషియా) జరిగిన యీ సలహా సంఘం సమావేశంలో కొలంబో ప్రణాళికను 1966 జూన్ వరకు కొనసాగించాలని నిర్ణయిం[illegible]
ఈ ప్రణాళిక అ[illegible] నవ్వడంలో ప్రాంతీయ [illegible]లకు గ్రాంటులు, ఋణాలు, సాంకేతిక సహాయాల క్రింద 600 కోట్లడాలర్లను పొందారు. ఆ సహాయంలో అత్యధిక మొత్తం అమెరికానుంచి లభించింది.

అమెరికన్లు ఆసియా వస్తువులను అనేక విధాలుగా ఉపయోగించుకుంటారు. ఉదాహరణకు, ఆసియా దేశాలలో గంటలు లాగటానికి ఉపయోగించే ఎంబ్రాయిడరీకుచ్చు త్రాడులను అమెరికాలో గోడల అలంకరణకు ఉపయోగిస్తారు. జపానులో ఉద్యాన వనాలలో ఉపయోగించే పీటలను అమెరికన్ గృహాలలో టేబుల్ చివరన వేస్తారు. భారతీయ స్త్రీల అందెలకు ఉండే చిరుగంటలను అమెరికాలో క్రిస్మస్ చెట్లకు అలంకరిస్తారు.
తొమ్మిది మాసాల క్రితమే తెరచిన ఒక షాపులో జపాను కాగితపు బొమ్మలు, [illegible] బొమ్మలు, సిల్కులు, నూ[illegible] బొమ్మలు, భారతీయ [illegible] లోని గుర్రపుబొమ్మల ఇత్తడి[illegible] నాలు, తాయ్‌లాండ్ గిన్నెలు, బర్మాదేశపు రంగురంగుల [illegible] బొమ్మలు, కొంకె కర్రలు [illegible] తున్నారు.
అమెరికాలో ఇతర నగరాలలో కూడా ఆసలైన ఆసియా వస్తువులకు మంచి గిరాకీ ఉన్నది. వాషింగ్టన్‌లో ఈ వస్తువులకు ప్రఖ్యాతి వహించిన షాపుల్లో మంచి అమ్మకాలు జరుగుతున్నవి. అచ్చగా భారతదేశపు వస్తువులు అమ్మేషాపు ఒకటి రాజధాని నగరంలో ఉన్నది.
ఈ షాపుల్లోనే కాకుండా డిపార్టుమెంటల్ స్టోర్సులో కూడా పేరుపొందిన ఆసియా వస్తువులను ఇంతకు ముందుకంటే హెచ్చుగా అమర్చారు. భారత దేశపు పెద్దపెద్ద ఇత్తడిస్థంభాలు మొదలు చిన్నచిన్న నెమ్మెలు, గంటలు దాకా ఈ స్టోర్సులో అమ్ముతున్నారు.

అమ్మకమునకు

టోలిచౌక్ వద్ద, దేశ్ పేట పూరన్ బాగ్‌లో వ్యవసాయమునకు పనికివచ్చు 17 ఎకరముల భూమి మరియు పక్కా ఇల్లు అమ్మకమునకు సిద్ధముగా నున్నది. దీనిలో, చింత, అనార్, జామ, సీతాఫలము మున్నగు తోటలు గలవు సంవత్సరానికి రు. 1000/- ఆదాయం వచ్చునట్టి దానిని వెంటనే స్వాధీనము చేయబడును వ్యవసాయము చేయించుటకోసే వారికి సంవత్సరమునకు 5, లేక 6, వేల రూపాయిల వరకు ఆదాయం వచ్చును.

సంప్రదించండి:
మహమ్మద్, మహబూబ్
ఇంటి నెం. 134,
హుమాయూన్‌నగర్,
సరోజినీదేవి దవాఖాన వద్ద,
హైదరాబాద్,
(B. A. P.)

ఆంధ్రప్రదేశ్ జూడిషేచర్ ఆఫ్ హైకోర్టులో
హైద్రాబాద్.
(ఒరిజినల్ సైడ్ జూరిడిక్షన్)
1956 కంపెనీ చట్టము 1 విషయములోను
మరియు
హైదరాబాద్ యునైటెడ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హైదరాబాద్ విషయములోను.
కంపెనీ పిటిషన్ నెం. 10 of 1930
మహమ్మద్ బాబుఖాన్, కుమారుడు
ఎ. కె. బాబుఖాన్, నివాసము } వాది
మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్.

పిటిషన్ ప్రకటన

1960 మార్చి 3 తేదీన ఎ. కె. బాబుఖాన్‌చే సభ్యుల రిజిష్టర్‌ను సవరించుట మరియు ఆక్షేపణల కొరకు (1956 ఆఫ్ 1) కంపెనీల చట్టములోని 155 సెక్షను ప్రకారము దాఖలు చేయబడిన పిటిషన్ను కంపెనీ జడ్జి సమక్షములో విచారించుటకు 20-1-1961 తేది నిర్ణయించనైనది. పై పిటిషన్ను బలపరచుట లేక వ్యతిరేకించ దలచినవారు తన ప్రకటన యొక్క ఉద్దేశమును తన సంతకముతోగాని లేక తన తరపు అడ్వొకేట్ సంతకముతోగాని తన పేరు, చిరునామా వ్రాసి పిటిషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజులు ముందుగా వాది తరపు అడ్వొకేటుకు అందునట్లు పంపవలెను. పిటిషన్ వ్యతిరేకించదలచినట్టివారు తమ వ్యతిరేకతలకు తగిన కారణములచూపు అఫిడవిట్‌ను నోటీసు వెంట జతపరుచవలెను. పిటిషన్‌కాపీ కోరదలచినవారు దానికి నిర్ణయించిన ఛార్జీలు చెల్లించి దిగువ సంతకము చేసిన వారినుండి పొందవచ్చును.

టి. అనంతబాబు
వాదితరపు అడ్వొకేటు, 3-6-532, హార్డికర్ బాగ్
హిమాయత్‌నగర్, హైద్రాబాద్.

30-12-1960 శుక్రవారము నుండి విడుదల:
నిజాయితీకొరకు జీవితమునే త్యాగముచేసిన యువకుని గాథ!

రూప్‌కళా పిక్చర్స్:
శ్రీమాన్ సత్యవాది

తా: రాజ్‌కపూర్, షకీల, మహమూద్, నజీర్ హుసేన్, రాధాకిషన్.

దర్శకత్వం: ఎస్. ఎమ్. అబ్బాస్. సంగీతం: దత్తారామ్. నిర్మాత: మహేష్ రాంపా.

జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్. శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
చిత్ర సికింద్రాబాద్.
దీపక్ మహల్ హైద్రాబాద్. శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
— మ్యూజికల్ ఫిల్మ్స